# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 307 | సోమవారం 03 -11 -2025 | పేజీలు : 12 | వెల-3




## లండన్ చేరుకున్న సీఎం చంద్రబాబు దంపతులు..



వ్యక్తిగత పర్యటన కోసం లండన్ వెళ్లిన సీఎం చంద్రబాబు దంపతులు

లండన్‌లో తెలుగు కుటుంబాల నుంచి ఘన స్వాగతం

నారా భువనేశ్వరికి ఒకే వేదికపై రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు

సామాజిక సేవకుగాను 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డు

హెరిటేజ్ ఫుడ్స్‌కు 'గోల్డెన్ పీకాక్' పురస్కారం

ఎల్లుండి ఐఓడీ సంస్థ నుంచి అవార్డులు అందుకోనున్న భువనేశ్వరి

2లో

## వైసీపీ డ్రగ్ దొంగలు మరోసారి దొరికారు: మంత్రి అచ్చెన్నాయుడు

విశాఖలో వెలుగు చూసిన ఎల్ఎస్‌డీ డ్రగ్స్ రాకెట్

దురంతో ఎక్స్‌ప్రెస్‌లో 36 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్‌తో పట్టుబడ్డ యువకుడు

వైసీపీ విద్యార్థి విభాగం నేత కొండారెడ్డి కోసం డ్రగ్స్ సరఫరా

కొండారెడ్డిని అదుపులోకి తీసుకున్న ఈగల్ టీం, టాస్క్ ఫోర్స్



## జోగి రమేశ్ ఇంట్లో సిట్ తనిఖీలు పూర్తి... ఫోన్లు, సీసీ ఫుటేజ్ స్వాధీనం

నకిలీ మద్యం తయారీ కేసులో జోగి రమేశ్ అరెస్ట్

జోగి రమేశ్ ఇంట్లో కీలక ఆధారాల సేకరణ

మరికాసేపట్లో కోర్టుకు!

2లో






## బాహుబలి రాకెట్ ప్రయోగం..

### ఇస్రో శాస్త్రవేత్తలకి సీఎం చంద్రబాబు అభినందనలు

ఇస్రో శాస్త్రవేత్తలు నింగిలోకి ప్రవేశపెట్టిన బాహుబలి (%ూఎవీ3-వీ%5) రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఇవాళ(ఆదివారం) నింగిలోకి %ూఎవీ3-వీ%5 రాకెట్ దూసుకెళ్లింది. సీఎంఎస్-03 ఉపగ్రహాన్ని నింగిలోకి %ూఎవీ3-వీ%5 రాకెట్ మోసుకెళ్లింది. సీఎంఎస్-03 ఉపగ్రహం బరువు 4,410 కిలోలు ఉంది. ఇస్రో ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లో సీఎంఎస్-03 అతిపెద్దది. భారత్‌కు సమాచార సేవలు అందించనుంది సీఎంఎస్-03 ఉపగ్రహం. స్వదేశీ పరిజ్ఞానంతో ఈ ఉపగ్రహం తయారైంది. పదేళ్లపాటు ఇంటర్నెట్ సేవలని ఈ ఉపగ్రహం అందించనుంది. ఈ నేపథ్యంలో

సీఎంఎస్-03 ప్రయోగం విజయవంతంపై ఇస్రో శాస్త్రవేత్తలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (%జప్త్రుఅనతీఝమెఎబ ఛీఝఱనబ%), మంత్రి అచ్చెన్నాయుడులు అభినందనలు తెలిపారు.

2లో




2లో

జిల్లాలో వైన్‌షాపుల లైసెన్స్‌ల ఖరారు ప్రక్రియ ముగియడంతో లైసెన్స్‌లు పొందిన వారు దుకాణాల ఏర్పాటుకు అడ్డాల అన్వేషణలో పడ్డారు. కొత్తగా లైసెన్స్‌లు దక్కించుకున్న వ్యాపారులు 2025 డిసెంబరు 1 నుంచి తమ వ్యాపారాలను కొనసాగించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొత్తగా లైసెన్స్‌లు పొందిన వ్యాపారులకు వైన్‌షాపుల ఏర్పాటుకు అద్దె దుకాణాలు లభించటం కష్టంగా మారింది. జిల్లాలో 25 నుంచి 30 శాతం వరకు కొత్తవారికే వైన్‌షాపుల లైసెన్స్‌లు లభించాయి. ప్రస్తుతం నడుస్తున్న వైన్‌షాపుల యజమానులు అడ్డాలను కొత్తగా లైసెన్స్ పొందిన వారికి దొరకకుండా ఆ షాపుల్లో కొంత వాటా, రెట్టింపు అద్దెను డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని షాపులను గుడ్‌విల్ చెల్లించి కొనుగోలు చేసుకుంటున్నారు. గ్రామ పంచాయతీల్లో జాతీయ రహదారులకు 220 మీటర్ల దూరం, బడి, గుడికి 100 మీటర్ల దూరంగా ఉండాలనే నిబంధనలతో వైన్‌షాపుల ఏర్పాటుకు స్థలాలు దొరకడం కష్టంగా మారింది. కొందరు ఖాళీ స్థలాల్లో తాత్కాలికంగా షెడ్‌లను ఏర్పాటు చేసి వైన్‌షాపులను నిర్వహించటానికి సన్నద్ధమవుతున్నారు.

**క్లస్టర్ విధానంతో షాపుల మధ్య పోటీ...** ఎక్సైజ్ శాఖ ప్రవేశపెట్టిన క్లస్టర్ విధానంలో మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ప్రాంతాల్లో ఒక క్లస్టర్ పరిధిలో 8 వరకు వైన్‌షాపుల ఏర్పాటుకు అనుమతించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాన్నంతటిని నాలుగు క్లస్టర్‌లుగా విభజించి 10 నుంచి 20 డివిజన్‌లు కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసిన ఆ క్లస్టర్‌లో 6 నుంచి 8 వైన్‌షాపులు ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చని నిబంధనలు విధించారు. ఒక క్లస్టర్‌లోని షాపులకు సరైన అడ్డాలు లభించని సందరరేలో పక్కనక్కనే ఏర్పాటు చేసుకునే అవకాశముంటుంది. దీంతో షాపుల మధ్య పోటీ ఎక్కువవుతుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పేదల ఇళ్ల కూల్చివేతపై రాహుల్ గాంధీ మౌనం ఎందుకు?: కేటీఆర్



మేం కట్టాం, మీరు కూలుస్తున్నారు: రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

నన్ను దాటి బుల్డోజర్ వెళ్లాలన్న రాహుల్ ఇప్పుడు ఎందుకు మాట్లాడరు? అంటూ నిలదీత

500 రోజుల్లో కేసీఆర్ సర్కార్ తిరిగి వస్తుంది, బాధితులకు న్యాయం చేస్తుందని హామీ

2లో

## గెలుపు సునాయాసం

అయినా ఏమాత్రం అలసత్వం వద్దు

పెయిడ్ సర్వేలతో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు.. వాటిని తిప్పికొట్టండి

కాంగ్రెస్ సర్కారు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని క్షేత్రస్థాయికి వెళ్లి వివరించండి

'జూబ్లీహిల్స్' గెలుపు ప్రభుత్వానికి, మంత్రులకూ కీలకమే

2లో



జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు సునాయాసమేనని, అయినా సరే ఏమాత్రం అలసత్వం చూపవద్దని మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు, పెయిడ్ సర్వేలను ప్రజల్లోకి తీసుకెళుతోందని, వాటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని దిశానిర్దేశం చేశారు. వాస్తవాలను ప్రజలకు వివరించాలని.. కాంగ్రెస్ ప్రభుత్వ అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఓటరు ద ృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ఈ ఎన్నిక ప్రభుత్వానికి, మంత్రులకు కూడా కీలకమేనని స్పష్టం చేశారు. అందరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేయాలని, మంచి మెజారిటీతో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి ఒక్కో డివిజన్‌కు ఇద్దరు మంత్రుల చొప్పున బాధ్యతలు కేటాయించిన సంగతి

## దమ్ముంటే ఆ పథకం ఆపండి... సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్



కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు

దమ్ముంటే సన్నబియ్యం పథకం ఆపి చూడాలని సీఎంకు సవాల్

సన్నబియ్యం పథకం కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం

మజ్లిస్ ఓట్ల కోసమే బీజేపీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

ఓటర్లను బెదిరిస్తున్నారంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

రాష్ట్రానిది కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమేనని వ్యాఖ్య

2లో

# గెలుపు సునాయాసం

తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో మంత్రులతో విందు సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు కూడా ఇందులో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో డివిజన్ల వారీగా ప్రచారం, ఇతర కార్యక్రమాలపై సీఎం సమీక్ష జరిపారు. ఆయా డివిజన్లలో ఇన్‌చార్జి మంత్రుల పనితీరు బాగానే ఉందని, పార్టీ విజయం కూడా సునాయాసమేనని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఉప ఎన్నిక ప్రభుత్వానికి చాలా కీలకమని, మంత్రులంతా సొంత ఎన్నికలా తీసుకుని పనిచేయాలని సూచించారు. ఎవరి పనితీరు ఎలా ఉందన్నది అధిష్ఠానం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని చెప్పారు. ఉప ఎన్నికలో గెలిచేందుకు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తోందని, పెయిడ్ సర్వేలను వినియోగించుకుంటోందని రేవంత్ పేర్కొన్నారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకుని తప్పుడు సమాచారాన్ని జనంలోకి తీసుకెళుతోందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ చేస్తున్న ఆ తప్పుడు ప్రచారాలను, తప్పుడు సర్వేలను మంత్రులు బలంగా తిప్పి కొట్టాలని సూచించారు. పోల్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని.. ప్రతి వంద మంది ఓటర్లకు ఒక బూత్ స్థాయి ఏజెంట్‌ను పెట్టి, పర్యవేక్షించాలని సూచించారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఇక ఈ ఉప ఎన్నికను సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని మంత్రులకు మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్ సూచించారు. ఇక కొత్తమంత్రి అజారుద్దీన్‌కు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డికి మంత్రులు అభినందనలు తెలిపారు.

**ప్రచారంపై సమన్వయ కమిటీ ఏర్పాటు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారాన్ని సమన్వయం చేసుకునేందుకు కో-ఆర్డినేషన్ కమిటీని నియమించారు. జీహెచ్ఎంసీ

మేయర్ గద్వాల విజయలక్ష్మి చైర్మన్‌గా, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కో-చైర్మన్‌గా, మరో 14 మంది సభ్యులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఈ కమిటీని ఏర్పాటు చేశారు.

## పేదల ఇళ్ల కూల్చివేతపై రాహుల్ గాంధీ మౌనం ఎందుకు?: కేటీఆర్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్ల కూల్చివేతలకు పాల్పడుతోందని, ఈ అన్యాయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు మౌనంగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లలో తనను దాటి బుల్డోజర్లు వెళ్లాలని సవాల్ విసిరిన రాహుల్ గాంధీ, తెలంగాణలో జరుగుతున్న అన్యాయాలను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చేపడుతున్న కూల్చివేతలపై కేటీఆర్ ఒక ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గతంలో ఢిల్లీలో మాట్లాడిన పాత వీడియో క్లిప్‌ను ప్రదర్శించారు. "ధనికులకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం" అనే నినాదంతో ఈ ప్రజెంటేషన్ సాగింది. ప్రభుత్వ చర్యల వల్ల నష్టపోయిన పలువురు బాధితులు కూడా ఈ సమావేశంలో తమ గోడును వెళ్లబోసుకున్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం రాజధానిలో అరాచకం సృష్టిస్తోందని, దీనివల్ల ఎంతోమంది నిరాశ్రయులవుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధనికులను వదిలేసి, పేదలపైనే ప్రతాపం చూపిస్తోందని కేటీఆర్ విమర్శించారు. చెరువులను కబ్జా చేసి ఓ రెవెన్యూ మంత్రి ఇల్లు కట్టుకున్నారని, హిమాయత్ సాగర్ సమీపంలో మరో మంత్రి వివేక్ నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు కట్టుకున్నా హైడ్రా అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదని అన్నారు. "పేదలు కోర్టుకు వెళ్లే సమయం కూడా ఇవ్వకుండా ఇళ్లు కూల్చేస్తున్నారు. కానీ, సీఎం సోదరుడికి మాత్రం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే అవకాశం కల్పించారు. ఇదేనా మీ న్యాయం?" అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చెరువు మధ్యలో ఇల్లు కట్టినా నోటీసులు ఇచ్చే ధైర్యం కూడా హైడ్రాకు లేదని ఆయన ఎద్దేవా చేశారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణాలు జరిగాయని కేటీఆర్ గుర్తుచేశారు. "హైదరాబాద్‌లోనే లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించాం. వైట్‌హౌస్‌తో పోటీపడేలా సచివాలయం నిర్మించాం. దేశంలోనే అతిపెద్ద పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ప్రతి జిల్లాలో కలెక్టరేట్లు, భారీ సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేశాం. కానీ, ఈ రెండేళ్లలో రేవంత్ రెడ్డి సర్కార్ చేసింది కేవలం కూల్చివేతలే" అని ఆయన దుయ్యబట్టారు.

కూల్చివేతల సందర్భంగా ఒక గర్భిణిని తోసేశారని, మూడు సంవత్సరాల చిన్నారి ఆకలితో అలమటించిందని చెబుతూ సంబంధిత ఫొటోలు, వీడియోలను ప్రదర్శించారు. ఇంకో

500 రోజుల్లో తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక బాధితులందరికీ తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## దమ్ముంటే ఆ పథకం ఆపండి...
## సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సన్నబియ్యం పథకాన్ని ఆపేస్తామని ముఖ్యమంత్రి ప్రజలను భయపెడుతున్నారని, దమ్ముంటే ఆ పథకాన్ని ఆపి చూడాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "సన్నబియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బియ్యం పథకంలో భాగం. ఈ పథకంలో కేంద్రం కిలో బియ్యానికి రూ.42 భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం రూ.15 మాత్రమే. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి, పథకాన్ని ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే" అని స్పష్టం చేశారు. ఓటు వేయకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరించడంపై ఇప్పటికే బీజేపీ తరపున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మజ్లిస్ ఓట్లను దక్కించుకోవడానికే కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు చేస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా అమలు చేస్తున్న ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలను బెదిరించేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో ఉప ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది.

## వాడవాడలా అరకు కాఫీ ఘుమఘుమలు

అంతర్జాతీయంగా ప్రఖ్యాతి గాంచిన అరకు ఫిల్టర్ కాఫీ ఘుమఘుమలు ఇప్పుడు వాడవాడలా వ్యాపించబోతున్నాయి. పొదుపు సంఘాల మహిళలతో అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేసి వారికి జీవనోపాధిని మరింత మెరుగుపరచడానికి సెర్ప్ అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. బాగా రద్దీగా ఉండే ప్రదేశాలలో స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా సెర్ప్ అధికారులు నేటివ్ సంస్థలో ఒప్పందం చేసుకున్నారు. ఒక్కొక్క యూనిట్‌కు రూ.5.9 లక్షలు అవసరమని గుర్తించారు. పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా రూ.4.02 లక్షలు రుణం ఇచ్చి 35 శాతం రాయితీ మంజూరు చేస్తారు. మిగిలిన పెట్టుబడికి స్త్రీనిధి నుంచి రుణం ఇస్తారు. తొలుత నర్సీపట్నం, పాయకరావుపేట, అనకాపల్లి, చోడవరం, ఎస్.రాయవరంలో పెట్టాలని అధికారులు ప్రతిపాదించారు. ముందుగా నర్సీపట్నం మండలం అమలాపురానికి చెందిన ఎస్‌హెచ్‌జీ మహిళకు యూనిట్ మంజూరు చేశారు. శారదానగర్ మెయిన్ రోడ్డు నుంచి బలిఘట్టం వెళ్లే మలుపులో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేస్తారు. అమ్మకాలు అధికంగా జరిగే రద్దీ ప్రదేశాలలో కాఫీ స్టాల్స్ పెట్టుకోవాలని సూచిస్తున్నారు. పొదుపు సంఘాల నుంచి స్టాల్స్ పెట్టుకోవడానికి ముందుకు వస్తే ప్రోత్సహిస్తామని వెలుగు డీపీఎం సత్యనారాయణ తెలిపారు. యాజమాన్యం అనుమతితో అరకు ఫిల్టర్ కాఫీతో పాటు కాఫీ పొడి, ఇతర ఉత్పత్తులు కూడా విక్రయించుకోవచ్చు.




# రాకపోకలకు నేటికీ తప్పని ఇక్కట్లు

నిత్యం వందల వాహనాలు ప్రయాణించే అద్దంకి-రేణింగవరం రోడ్డు లో నల్లవాగుపై ఉన్న కల్వర్టు వద్ద ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ ప్రభావంతో నల్లవాగుకు వరద ప్రవాహం పెరిగింది. కల్వర్టు సపోర్ట్ వాల్ కోసుకుపోయింది. అసలే శిథిలావస్థకు చేరిన కల్వర్టు వరదతో మరింత బలహీన పడింది. కల్వర్టు ఇరుకుగా ఉండడంతో వాహనాలు ఎదురెదురు వచ్చిన సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. అద్దంకి నుంచి రేణింగవరం వరకు డబుల్ రోడ్డుగా మార్చిన ప్పటికి నల్లవాగు కల్వర్టు మాత్రం చిన్నదిగా ఉంది. జార్లపాలెం, కశ్యాపురంల వద్ద ఉన్న కల్వర్టులు కూడా దెబ్బతిన్నాయి. వర్షాల సమయంలో రాకపోకలు నిలిచి పోతున్నాయి. వాహనాల రాకపోకలు పెరిగినందున మూడు వాగులపై వంతెనల నిర్మాణం చేపట్టాలని వాహనచోదకులు, ప్రజలు కోరుతున్నారు.

**బల్లికురవ :** తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో రహదారులపై వర్షంనీరు వీడలేదు. గ్రామాలలో దీంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. మండలంలోని కొప్పెరపాడు గ్రామంలోని ఉన్నత పాఠశాల పక్కన ఉన్న వీధిలో వారం రోజుల నుంచి వర్షపు నీరు పెద్ద ఎత్తున నిలిచి ఉంది. ఈ నీరు వెళ్లే కాలువలు లేక పోవడంతో అలానే ఉంది. ప్రజలు నీటిలోనే రాక పోకలు సాగిస్తున్నారు. కాలువలు లేకపోవడంతో ఈ నీరు అలానే పాచిపట్టిందని ప్రజలు వాపోతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా, రోడ్లపై నీరు నిలుస్తోందని, విద్యార్థులు సైతం పాఠశాలకు రావాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. అధికారులు వెంటనే వర్షపు నీరు ముందుకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పంగులూరు : పంగులూరు ఇసుకవాగులో నేల చప్టాపై గుంతలను పూడ్చేందుకు ఉపయోగించిన బంకమట్టితో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మొంథా తుపాన్ కారణంగా వరద తాకిడికి పంగులూరు నుంచి తక్కెళ్లపాడు వెళ్లే రోడ్డు లోని నల్లవాగు చప్టాపై భారీ గోతులు ఏర్పడ్డాయి. ఈ గోతులు పూడ్చేందుకు నల్లటి బంకమట్టిని వినియో గించడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



అద్దంకి : మండల కేంద్రమైన అద్దంకితో మండలం లోని మూడు గ్రామాలకు రాకపోకలు నేటికీ ప్రారంభం కాలేదు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టిన మరో వారం పడుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. తిమ్మాయపాలెం-ఇలపావులూరు ఆర్అండ్‌బీ రోడ్డులో మోదేపల్లి వద్ద చిలకలేరు వాగు ఉధృతికి రోడ్డు కోసుకుపోయింది. అదే సమయంలో పేరాయపాలెం వద్ద ధోర్నపువాగుపై ఉన్న వంతెన కొట్టుకుపోయింది. దీంతో మండలంలోని పేరాయపాలెం,? దేనువకొండ, ఉమ్మనేనివారిపాలెంల నుంచి అద్దంకికి రాకపోకలు నిలిచిపోయాయి. తాళ్లూరు, వెల్లంపల్లి మీదుగా అద్దంకి చేరుకోవాల్సి వస్తోంది. అదే సమయంలో తాళ్లూరు, చీమకుర్తి, మద్దిపాడు మండలాలలోని పలు గ్రామాల నుంచి కూడా అద్దంకికి వచ్చే అవకాశం లేకుండా పోయింది. అద్దంకి నుంచి తాళ్లూరు, గంగవరం, బొద్దికూరపాడులకు నడిచే ఆర్టీసీ బస్సులను నిలిపి వేశారు. తాత్కాలిక మరమ్మతులు వెంటనే పూర్తి చేసి రాకపోకలు పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**బంకమట్టితో మరమ్మతులు వాహనచోదకులకు ఇక్కట్లు**

పంగులూరు: పంగులూరు ఇసుకవాగులో నేలచప్టాపై గుంటలు పూడ్చేందుకు ఉపయోగించిన బంకమట్టితో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మొంథా తుఫాన్ కారణంగా వరద తాకిడికి పంగులూరు నుంచి తక్కెళ్లపాడు వెళ్లే రోడ్డు లోని నల్లవాగు చప్టాపై భారీ గోతులు ఏర్పడ్డాయి. ఈ గోతులను పూడ్చేందుకు బంకమట్టిని వినియోగిం చడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కొమర్నేనివారిపాలెం(పర్చూరు) :** మొంథా తుఫాను ప్రభావంతో రోడ్లు దెబ్బతిని రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. గ్రామాల్లో ఎక్కడ చూసినా, కాలువలు, వాగులకు గండ్లు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో ఆయా మార్గాల నుంచి ప్రజలు రాకపోకలు సాగించేందుకు నానా అగచాట్లు పడాల్సిన పరిస్థితి. దీంతో గ్రామ పంచాయితీ, స్థానిక నేతల సారథ్యంలో ప్రత్యేక ఎక్సకవేటర్‌ను ఏర్పాటు చేసుకొని దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు శరవేగంగా సాగుతున్నాయి.

## లండన్ చేరుకున్న సీఎం చంద్రబాబు దంపతులు...



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి లండన్ చేరుకున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ వెళ్లిన చంద్రబాబు దంపతులకు విమానాశ్రయంలో తెలుగు కుటుంబాలు ఆత్మీయ స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా చంద్రబాబు అక్కడి తెలుగువారితో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి రెండు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలను అందుకోనున్నారు. లండన్‌కు చెందిన ప్రఖ్యాత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) సంస్థ ఈ అవార్డులను ప్రకటించింది. సామాజిక సేవా రంగంలో నారా భువనేశ్వరి అందిస్తున్న విశేష కృషికి గుర్తింపుగా 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డును ఆమెకు ప్రదానం చేయనున్నారు. అదేవిధంగా, కార్పొరేట్ పాలనలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించినందుకు గాను హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు 'గోల్డెన్ పీకాక్' అవార్డు లభించింది. హెరిటేజ్ ఫుడ్స్ అధినేతగా ఈ పురస్కారాన్ని కూడా నారా భువనేశ్వరి అందుకోనున్నారు. ఎల్లుండి జరగనున్న కార్యక్రమంలో ఆమె ఈ రెండు అవార్డులను స్వీకరిస్తారు.

## వైసీపీ డ్రగ్ దొంగలు మరోసారి దొరికారు: మంత్రి అచ్చెన్నాయుడు

బెంగళూరు నుంచి విశాఖపట్నానికి అక్రమంగా తరలిస్తున్న ఎల్ఎస్‌డీ (లైసెర్జిక్ యాసిడ్ డైఇథైలమైడ్) డ్రగ్స్‌ను ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందిస్తూ వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ డ్రగ్స్ దొంగలు మరోసారి దొరికారంటూ ధ్వజమెత్తారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్ వద్దు బ్రో అంటూ, రాష్ట్ర ప్రభుత్వం క్యాంపెయిన్ ఉద్యమంలా చేపట్టి యువతని రక్షిస్తుంటే, వైసీపీ పార్టీ మాత్రం, యువతని డ్రగ్స్‌కి బానిసలుగా మార్చటానికి, అన్ని ప్రయత్నాలు చేస్తోంది.. కానీ ఈగల్ టీం వాళ్ళకు చెక్ పెడుతోంది. బెంగళూరు నుంచి దురంతో ఎక్స్‌ప్రెస్ రైలులో విశాఖపట్నానికి వస్తుండగా, చరణ్ అనే వ్యక్తిని ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్ కలిసి పట్టుకున్నాయి. అతని వద్ద నుంచి 36 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్ స్వాధీనం చేసుకున్నారు. విచారణలో, ఈ స్ట్రిప్స్‌ను వైసీపీ స్టూడెంట్ విం?గ్ అధ్యక్షుడు కొండారెడ్డి కోసం తీసుకువస్తున్నట్టు వెల్లడైంది. అనంతరం కొండారెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతని డ్రగ్స్ బానిసలుగా మార్చటానికి, వైసీపీ విద్యార్థి విభాగం నేతలే రంగంలోకి దిగటంతో, ఆ పార్టీ సమాజానికి ఎంత ప్రమాదకరమో అర్ధమవుతుంది" అంటూ అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

## జోగి రమేశ్ ఇంట్లో సిట్ తనిఖీలు పూర్తి... ఫోన్లు, సీసీ ఫుటేజ్ స్వాధీనం

నకిలీ మద్యం తయారీ కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ నివాసంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేపట్టిన తనిఖీలు ముగిశాయి. ఈ సోదాల్లో ఆయనతో పాటు ఆయన భార్య మొబైల్ ఫోన్లను, ఇంట్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ నివాసంలో సిట్ బృందాలు ఆయనను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన్ను విజయవాడలోని ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి విచారించారు. మరికాసేపట్లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి, న్యాయమూర్తి ఎదుట హాజరుపరచనున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దనరావు ఇటీవల ఇచ్చిన వాంగ్మూలమే జోగి రమేశ్ అరెస్టుకు దారితీసింది. జోగి రమేశ్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్దనరావు తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు. ఆఫ్రికాలో డిస్టిలరీ ఏర్పాటు చేసుకునేందుకు తనకు రూ.3 కోట్లు ఇస్తానని జోగి రమేశ్ హామీ ఇచ్చారని కూడా తెలిపాడు. జనార్దనరావు వాంగ్మూలం ఆధారంగానే సిట్ అధికారులు జోగి రమేశ్ ఇంట్లో ల్యాప్‌టాప్‌లు, సీసీ ఫుటేజ్‌ను పరిశీలించి, కీలక ఆధారాలను సేకరించినట్లు సమాచారం. ఈ కేసులో జోగి రమేశ్ పాత్రపై అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## బాహుబలి రాకెట్ ప్రయోగం.. ఇస్రో శాస్త్రవేత్తలకి సీఎం చంద్రబాబు అభినందనలు

బాహుబలి రాకెట్ %వాఎవీ%3 ప్రావీణ్యం చాటింది: సీఎం చంద్రబాబు బాహుబలి రాకెట్ %వాఎవీ%3 ప్రావీణ్యం చాటిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (%జష్ట్రుఅనత్ఝుఎబ చీఝఅనబ%) వ్యాఖ్యానించారు. %వాఎవీ3-వీ%5 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం, మన దేశానికి గర్వకారణమని ఉద్ఘాటించారు. ఇప్పటి వరకు ఇస్రో శాస్త్రవేత్తలు ప్రవేశపెట్టిన అన్ని ప్రయోగాలు విజయవంతమయ్యాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ పెట్టారు.

**మన దేశానికి, ఇస్రోకి గర్వకారణం: సీఎం చంద్రబాబు** 'భారతదేశపు అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎంఎస్-03ను దాని ఉద్దేశించిన కక్ష్యలోకి ఖచ్చితత్వంతో మోసుకెళ్లిన %వాఎవీ3వీ%5 'బాహుబలి' ప్రయోగం సందర్భంగా ఇస్రో బృందానికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ విజయం అంతరిక్ష సాంకేతికతలో భారతదేశ బలాన్ని, కమ్యూనికేషన్ రంగంలో మంచి మార్పుని తీసుకువస్తుంది. ఇది మన దేశానికి, ఇస్రోకి గర్వకారణం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**విజ్ఞాన శాస్త్రంలో భారత్ ప్రపంచాన్ని ముందుండి నడిపిస్తోంది: మంత్రి అచ్చెన్నాయుడు** విజ్ఞాన శాస్త్రంలో భారత్ ప్రపంచాన్ని ముందుండి నడిపిస్తోందని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ఈ మేరకు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగంతో భారత్ కొత్త శకంలోకి దూసుకెళ్లిందని చెప్పుకొచ్చారు. ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే శాస్త్ర శక్తి మన ఇస్రోదేనని, దేశ గర్వాన్ని మళ్లీ రెట్టింపు చేసిందని తెలిపారు. ఇంటర్నెట్ కమ్యూనికేషన్ సేవలకు గేమ్‌చేంజర్‌గా సీఎంఎస్-03 ఉండనుందని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు. 4,410 కిలోల భారీ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపిన ఇస్రో ప్రతిభకు సెల్యూట్ అని పేర్కొన్నారు. భారత్‌ను అంతరిక్ష శక్తిగా నిలుపుతున్న శాస్త్రవేత్తలు దేశ రత్నాలని ఉద్ఘాటించారు. ఎల్‌వీఎం3%--%ఎం5 రాకెట్ భారత ప్రతిభకు బ్రాండ్ అంబాసిడర్, సమాచార విప్లవానికి నూతన అడుగు ఈ ఉపగ్రహమని చెప్పుకొచ్చారు. సముద్ర భద్రత, జలాంతర్గాముల కమ్యూనికేషన్‌లో సీఎంఎస్-03 కీలకమని తెలిపారు. అంతరిక్ష రంగంలో భారత్ అగ్రగామి అవుతోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# అడ్డాల కోసం అన్వేషణ

**బ్యాంక్ గ్యారంటీ, షాపు స్థల పరిశీలన తరువాత లైసెన్స్‌లు** మద్యం షాపుల లైసెన్స్‌లు ఖరారు అయిన 94 వైన్‌షాపుల లైసెన్స్ ఫీజు ఏడాదికి 55.45 కోట్ల రూపాయలు. ఇందులో ఆరో వంతు ఎక్సైజ్ ఫీజు 9,24,17,000 రూపాయలు లైసెన్స్‌దారులు ప్రభుత్వానికి చెల్లించారు. ఈ మేరకు ఎక్సైజ్ అధికారులు 94 వైన్‌షాపుల లైసెన్సీలకు కనఫర్మేషన్ లెటర్లు అందజేశారు. మిగతా లైసెన్స్‌ఫీజుకు 25 నెలల వాలిడిటితో బ్యాంక్ గ్యారంటీలు ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లకు సమర్పించాల్సి ఉంటుంది. ప్రతి మూడు నెలలకు ఒక వంతు లైసెన్స్‌ఫీజును వ్యాపారులు చెల్లించాల్సి ఉంటుంది. వైన్‌షాపు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారనేది సంబంధిత ఎక్సైజ్ సీఐకి అద్దె దుకాణం, పర్మిట్ గది మ్యాప్, రెంట్ అగ్రిమెంట్‌తో, రెండు ఫొటోలు, నౌకర్‌నామా సహా దరఖాస్తు చేసుకోవాలి. ఆ దరఖాస్తు ఆధారంగా షాపు స్థలాన్ని పరిశీలించిన ఎక్సైజ్ అధికారులు నిబంధనల ప్రకారం గుడి, బడికి వంద మీటర్ల దూరం, జాతీయ రహదారికి 220 మీటర్ల దూరం, షాపునకు ఒకటే ప్రవేశ ద్వారం, ఆ షాపునకు ఆనుకుని 100 మీటర్ల విస్తీర?ంలో పర్మిట్ గది, తాగునీరు, మూత్రశాలలు, పార్కింగ్, సీసీ కెమెరాలు ఉన్నట్లు నిర్ధారిస్తారు.

## నిన్న జరిగిన తొక్కిసలాటలో మరణించిన తొమ్మిది మందికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి.

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది మరణించడం చాలా బాధాకరం మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి ప్రగాఢ సానుభూతి తెలుపుతూగాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రభుత్వం వీరికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది మూడో ఘటన తిరుమల, సింహాద్రి అప్పన్న స్వామి ఆలయం మరి ఇప్పుడు కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రభుత్వం నిర్వహించే దేవాలయమైన, ప్రైవేటు వారు నిర్వహించే దేవాలయం అయిన ప్రభుత్వమే పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవాలని అన్నారు . భవిష్యత్తులో ఏ దేవాలయాల దగ్గర ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎర్రగుంట్లలో కార్డెన్ సెర్చ్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 2 : బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో ఆదివారం పోలీసులు కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అనుమానిత వ్యక్తుల ఇళ్లను పోలీసులు సోదా చేశారు. వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంటిని సోదా చేయగా అక్కడ 13 లిక్కర్ బాటిల్స్ దొరికినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్మోహన్ వివరించారు. శాంతిభద్రతల చర్యలలో భాగంగా ఎర్రగుంట్ల గ్రామంలో కార్డన్ సెర్చ్ ని నిర్వహించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు.

## భవాని ,శివ స్వామి దుస్తులు పంపిణీ




నంద్యాల బ్యూరో. నవంబరు 02 . (పల్లె వెలుగు ):చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో పొన్నాపురం చెందిన హర్షవర్ధన్,నాగరాజు,శివశంకర్ లకు భవాని ,శివ స్వామి దుస్తులు ఇవ్వడం జరిగినది.ఇచ్చిన దాతలు శ్రీవిద్య (మహేష్ సీనియర్ జర్నలిస్టు) మాధవ (ఎయిర్ కటింగ్ షాప్) పుల్లయ్య ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో బసవరాజు (గోశాల అధ్యక్షుడు) మాట్లాడుతూ వాసు అన్న లాంటి వారుఊరుకు ఒకరు ఉంటే మతమార్పులు జరగవని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలకు చేస్తున్న వాసు అన్నకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పాదాభివందనం ఈ కార్యక్రమంలో వాసు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సపోర్టు ఉంది కాబట్టి ఈ కార్యక్రమం ఆరేళ్లుగా కొనసాగిస్తున్నాను ప్రతి సంవత్సరం 100 మందికి పైన భవాని,శివ స్వామి,అయ్యప్ప స్వామి. సుబ్రమణ్యం స్వామి దుస్తులు ఇవ్వడం జరుగుతున్నది.



# నంద్యాల,ఆత్మకూరు సబ్ డివిజన్ లలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ .





**శాంతిభద్రతల పరిరక్షణ,నేరనియంత్రణే లక్ష్యం.**

**అనుమానిత ప్రాంతాలు, రౌడి షీటర్ల అనుమానస్పద వ్యక్తుల ఇళ్లల్లో విస్తృత సోదాలు.**

**సరైన ధ్రువపత్రాలు లేని 13 మోటర్ సైకిల్లు ఒక స్కోడా కారు స్వాధీనం.**

**పోలీస్ సహాయం కొరకు 112 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయండి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రత పరిరక్షణ, నేర నియంతరణ, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ జిల్లా సునీల్ సునీల్ షెరాన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల, ఆత్మకూరు సబ్ డివిజన్ లలో 3 పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఆయా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో నేటి తెల్లవారుజామున కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

**కార్టెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీస్ స్టేషన్ ల వివరాలు.** 1.నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవనగర్ నందు ,2.ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంగల్ రెడ్డి నగర్ మరియు కురుకుంద గ్రామం నందు , 3.బ్రాహ్మణకోట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతానకోట గ్రామం నందు ,కార్టెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాలను నివారించడమే లక్ష్యంగా మరియు గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బ ృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, నేరచరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని13 మోటర్ సైకిల్లు ఒక స్కోడా కారు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం ప్రజలను సమావేశపరచి రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ మోటార్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరంచనిచో జరిగే ప్రమాదములు మరియు ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి రవాణా చేయడంవలన కలుగు ప్రమాదములు, ఓవర్ స్పీడ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనము యొక్క ఆర్.సి మరియు ఇన్సూరెన్స్ యొక్క ప్రాధాన్యత మరియు సైబర్ క్రైమ్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలు, గ్రామ పట్టణాలలో సి సి కెమెరాల ప్రాధాన్యత మొదలగు అంశాలతో పాటు డయల్ 112 కాల్ యొక్క ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కోన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు చిటాబొట్ల భరద్వాజ్ శర్మ.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ని శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు చిటాబొట్ల భరద్వాజ్ శర్మ ఈ రోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని కలిసిన సందర్భంగా ట్రస్ట్ బోర్డు సభ్యుడు చిటాబొట్ల భరద్వాజ్ శర్మ శ్రీశైలం దేవస్థానం మరియు భక్తుల సౌకర్యాలకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను మంత్రి ఫరూక్ ద ృష్టికి తీసుకెళ్లారు . శ్రీశైలం అభివ ృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి మంత్రి ఫరూక్ తో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేవస్థానం అభివ ృద్ధికి మరియు భక్తుల సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ట్రస్ట్ బోర్డు సభ్యుడు చిటాబొట్ల భరద్వాజ్ శర్మ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ఇరగదీన్నెల బాలు పాల్గొన్నారు.

## ఒంగోలులో బ్రహ్మశ్రీ పండిత గానాల రామ్మూర్తి విగ్రహానికి నివాళులు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఒంగోలు పట్టణంలోని మార్కెట్ సెంటర్లో ఏర్పాటు చేసిన బ్రహ్మశ్రీ పండిత గానాల రామ్మూర్తి కాంస్య విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివ ృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ మరియు ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘము సభ్యులు పుష్పమాలలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మరియు రామ్మూర్తి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు.

**ముఖ్య అతిథులు మరియు పాల్గొన్నవారు:** ఈ కార్యక్రమంలో గానాల రామ్మూర్తి విగ్రహ కమిటీ వ్యవస్థాపకులు వేల్పూరి వెంకటరామారావు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పీఎస్ బాబు, రావులపల్లి నాగేశ్వరరావు, గానాల వెంకటేశ్వర్లు, బొగ్గవరపు వెంకటేశ్వరరావు, పనితపు సుధాకర్, పావులూరి బ్రాహ్మణచారి, ఆచారం రాఘవాచారి, కె ఎస్ బి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వీరందరూ రామ్మూర్తి గారికి ఘనంగా నివాళులర్పించారు.





## జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు.

**నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి.**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షెరాన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.



## నూతన ఎస్సైగా మల్లికార్జున బాధ్యతలు



ఆదోని రూరల్ పల్లె వెలుగు నవంబర్ 2 మండల పరిధిలోని పెద్ద తుమ్మలం ఎస్సైగా మల్లికార్జున పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు టూ టౌన్ నుండి పెద్ద తుమ్మలం పిఎస్ కు బదిలీ అయినట్లు తెలిపారు. ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్న ఎస్సై మహేష్ కుమార్ ఇస్వి స్టేషన్కు వెళ్లినట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు క ృషి చేస్తామని ఇందుకు ప్రజల సహకారం అవసరమని ఆయన తెలిపారు. ఎలాంటి ఆసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూస్తామని అన్నారు. గ్రామాలలో పేకాట, అక్రమ మద్యం లాంటి ఆ సాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. అటువంటి వారిపై ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## కొత్త ఎస్ఐల మర్యాదపూర్వక భేటీ





ఆదోని రూరల్ పల్లె వెలుగు నవంబర్ 2 ఇస్వి పోలీస్ స్టేషన్కు సబ్ ఇన్స్పెక్టర్గా శ్రీ మహేష్ కుమార్,అలాగే పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్కు సబ్ ఇన్స్పెక్టర్గా మల్లికార్జున ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇద్దరు అధికారులు ఆదోని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ మీనాక్షి నాయుడును మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ భేటీ సందర్భంగా మీనాక్షి నాయుడు పోలీస్ శాఖలో సేవలు అందించే అధికారులందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణ, చట్ట వ్యవస్థ పటిష్టతకు క ృషి చేయాలని సూచించారు.మహేష్ కుమార్, మల్లికార్జున తమ తమ ప్రాంతాల్లో ప్రజలతో మమేకమై, న్యాయసూర్తితో సేవలు అందిస్తామని తెలిపారు.

## రేపు నగరపాలక ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం సోమవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశు భ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర?యించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా %ష్ట్రజూం://వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీఙ.అఅ% వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## కరూర్ ఘటనకు విజయే బాధ్యుడు..

## ఉదయనిధి స్టాలిన్ సంచలన ఆరోపణలు!

తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. కరూర్లో 41 మంది మరణానికి కారణమైన తొక్కిసలాట ఘటనపై ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ దురెటనకు విజయే ప్రధాన బాధ్యుడని ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ “కరూర్లో జరిగిన దానికి అందరూ బాధ్యులే, కానీ ఒకరు మాత్రం అత్యంత ప్రధాన బాధ్యులుగా ఉన్నారు” అని వ్యాఖ్యానించారు.

# ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల 31వ కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహణ





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘము ఆధ్వర్యంలో 31వ కార్తీక వన సమారాధన మహోత్సవం ఒంగోలు విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపం నందు ఘనంగా జరిగింది. సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ రావూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ , మరియు బ్రహ్మశ్రీ కె.ఎం. కిరణ్ కుమార్ (ఏ.సి.పి) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**సాంస్కృతిక శోభ, విశిష‘ సన్మానాలు** ఈ మహోత్సవంలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా బ్రహ్మశ్రీ దాసోహం వెంకటేశ్వర ఆచార్యులు గారిచే కథా రూపంలో సాగిన రవుంజ వాయిద్య గానం విశేషంగా ప్రేక్షకులను అలరించింది. అనంతరం, ముఖ్య అతిథులకు మరియు విశిష‘ అతిథులకు ఘనంగా సన్మానం నిర్వహించారు.

**సంఘీయుల సంక్షేమానికి సంపూర? సహకారం: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్** ఈ సందరరేగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ, విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. “ఛైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ జాతికి అందవలసిన ఫలాలను సాధించుకోవడంలో నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయి. మున్ముందు కూడా సంఘీయులు అందరూ సమైక్యంగా ఉండి తమ జాతి ఔనత్యాన్ని చాటి చెప్పాలి” అని పిలుపునిచ్చారు.

**బాధ్యతలను నెరవేర్చడంలో అలుపెరగని పోరాటం: ఛైర్‌పర్సన్ పార్వతమ్మ** అనంతరం ఛైర్‌పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ, ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చడంలో ఎప్పుడూ అలుపెరగని పోరాటం చేస్తానని తెలియజేశారు. “సంఘీయులకు అనుక్షణం అందుబాటులో ఉండి వారి సంక్షేమానికై పాటుపడతానని” ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు విశ్వబ్రాహ్మణ సంఘం సంఘీయులు, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం సభ్యులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బద్వేలు నియోజకవర్గంలోని పోరుమామిళ్ల టౌన్ ఉద్దికట్ట వీధిలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ‘కోటి సంతకాల సేకరణ’ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించారు.



**పోరుమామిళ్ల నవంబర్ 2 (పల్లె వెలుగు)** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందరరేగా ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్య రక్షణకు చారిత్రాత్మక నిర?యాలు తీసుకుందని గుర్తుచేశారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు మరియు వైద్య విద్య అందుబాటులోకి తేవడానికి రూ.8 వేల కోట్ల వ్యయంతో ప్రతి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. 2019 వరకు రాష్ట్రంలో కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మాత్రమే ఉన్నప్పటికీ, వైఎస్ జగన్ పాలనలో 2023%--%24 నాటికే ఐదు కొత్త మెడికల్ కళాశాలల్లో తరగతులు ప్రారంభమైనట్లు చెప్పారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ కళాశాలలను ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తోందని తీవ్రంగా విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ‘కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం’ ప్రారంభించామని తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, యువత, మహిళలు అందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. పంచాయతీ స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి సంతకాల సేకరణతో పాటు ‘ప్రజా వైద్యం... ప్రజల హక్కు’ పేరుతో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేయాలని సూచించారు. ఈ ఉద్యమం కేవలం ఒక కార్యక్రమం కాదు, ప్రజల హక్కుల కోసం జరిగే పోరాటమని ఎమ్మెల్సీ గారు అన్నారు.గతంలో వైఎస్ జగన్ గారి పాలనలో ఈ ఉద్దికట్ట వీధిలో అండర్ డ్రైనేజ్ మరియు సిసి రోడ్ల వంటి అభివృద్ధి పనులు చేపట్టాం. ఇప్పుడు స్థానిక ముస్లిం మైనారిటీ మహిళల అభ్యర్థన మేరకు రూ.10 లక్షల వ్యయంతో మిగతా సిసి రోడ్డు పనులను పూర్తి చేస్తాం. అలాగే వారి కోరిక మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా చేపడతాం” అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల



ప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ సీఎం భాష, వైస్ ఎంపీపీ రాజశేఖర్, మాజీ సింగల్ విండో చైర్మన్ పోరుమామిళ్ల మండల అబ్జర్వర్ ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, ఎంపీటీసీలు ఇషాక్, గురప్ప, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ మనీ,వార్డు మెంబర్లు మహబున్నిసా(బడిబచ్చి) సుబ్బారావు, , సచివాలయం

అబ్జర్వర్ డాక్టర్ బాబు, పార్టీ నాయకులు బాలుడు, దాదాభాష, జిందాబాద్, బూత్ కన్వీనర్ షరీఫ్, హుస్సేన్ పీరా, పలుకూరి రాముడు, సుబ్బరాజా, అబ్దుల్, గౌస్ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 03న ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ఈ నెల 03న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో ద్వారా కూడా సమర్పించవచ్చున్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు.అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## రచ్చబండ కార్యక్రమం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**బద్వేల్ నవంబర్ 2( పల్లె వెలుగు )** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ మరియు వైఎస్ఆర్సీపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సుధా గారు.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు బద్వేల్ మండలం, కోన సముద్రం పంచాయతీ, జోగి గారి పల్లె గ్రామం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా గారు మాట్లాడుతూ... మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ గురించి ప్రజలలో చైతన్యం తెచ్చే విధంగా తీసుకువెళ్లాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గం లోని అన్ని మండలాలు పంచాయితీలో సంతకాల సేకరణ కార్యక్రమం నాయకులు కార్యకర్తలు చక్కగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైస్సార్ కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి మద్దతుగా సంతకాలు చేశారని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించారు.ప్రజా వైద్య సదుపాయాల రక్షణ కోసం ప్రతి సంతకం ప్రజా హక్కుల కోసం ఒక బలమైన స్వరం. ఈ కార్యక్రమంలో బద్వేల్ మండలం మండల మండల ప్రెసిడెంట్ మల్లేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి పోల్ రెడ్డి, ఎంపీపీ రామ సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ జయ సుబ్బారెడ్డి, కుప్పల రమణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లక్ష్మిరెడ్డి, కృషా?రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై తిమ్మారెడ్డి ని కలిసిన ,,,,,

### బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్,,,,,,



**నందవరం పల్లె వెలుగు నవంబర్ 2** నందవరం మండలంలో నూతన ఎస్సై తిమ్మ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయంకోసం పోలిస్ స్టేషను కు ఎవరైనా బాధితులు వచ్చినప్పుడు వారికి జాప్యం జరగకుండా సత్వర న్యాయం చెయ్యాలని అలాగే సామాన్య ప్రజలకు చట్టపరంగా ఇబ్బందులు కలగకుండా చూడాలని తిమ్మా రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, బిజెపి నాయకులు కళ్ళైల్ శివ, డానియల్,గని,మిన్నల, ఆది ఆంధ్ర స్కూల్ చైర్మన్ పి శివ, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి విలేకరి ని పరామర్శించిన వైసిపి నాయకులు,

### ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేసే పాత్రికేయులు ,,,,, ప్రభుత్వాలు జర్నలిస్ట్ కుటుంబాల్ని ఆదుకోవాలని ,,,,,

**నందవరం పల్లె వెలుగు నవంబర్2** నందవరం మండల ముగతి గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి కాశీం అనారోగ్యంతో ఉన్నారని తెలిసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ వైస్ చైర్మన్ మరియు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ కలిసి కాశీం ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.నేతలు ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేసే పాత్రికేయులు సమాజానికి మార్గదర్శకులని, అలాంటి జర్నలిస్టులను పరామర్శించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు అభిప్రాయపడ్డారు.కాశీం కుటుంబ సభ్యులతో కూడా నేతలు మాట్లాడి సౌఖ్యం గురించి విచారించారు.



# ఉసిరికాయ మీద కార్తీక శోభ

### -కళారత్న చింతలపల్లె కోటేష్ ప్రతిభ







**నంద్యాల బ్యూరో. నవంబరు 02 . (పల్లె వెలుగు ):**నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ కార్తీక మాసం పురస్కరించుకొని కార్తీక సోమవారం సందర్భంగా ఓకే ఉసిరికాయ చుట్టూ మూడు ప్రధానమైన చిత్రాలను మైక్రో బ్రష్ ద్వారా అక్రాలిక్ కలర్స్ తో రెండు గంటల సమయంలో వేశారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ కార్తీక మాసంలో ఉసిరికి గొప్ప ప్రాధాన్యత వుంది. ఉసిరి చెట్టును సాక్షాత్తు శివుని స్వరూపమని చెబుతారు. అన్ని మాసాల కన్నా ఎంతో పవిత్ర మాసం కార్తీక మాసం.ఈ మాసంలో కార్తీక సోమవారాలకు, కార్తీక పౌర?మికి ఎంతో విశిష్టత ఉందని భావిస్తారు. ఈ మాసంలో ఉసిరి చెట్టుకు ఉసిరి కాయలతో దీపాలు వెలిగించి భక్తితో పూజలు చేస్తారు. ఉసిరి చెట్టును పూజించడం వలన సకల శుభాలు కలుగుతాయని, నవగ్రహ దోషాలు తొలగి పోతాయని, అనారోగ్య సమస్యలు దరి చేరవని శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకే ఎంతో విశిష్టత వున్నా ఉసిరికాయ మీద సూక్ష్మ చిత్రాలు వేసాను. నేను వేసిన ఈ చిత్రంలో పరమశివుడు అర్ధనారీశ్వరుని రూపంలో చిరునవ్వుతో భక్తులకు దర్శనమిచ్చి దీవిస్తున్నట్లు, ఉసిరి చెట్టు కింద ఉసిరి కాయలతో దీపాలు వెలిగించి భక్తులు పూజిస్తునట్లు, శివలింగం, శివాలయం, ప్రకృతి దృశ్యాలు, స్త్రీలు కార్తీక దీపాలు నదిలో వదలి భక్తితో మొక్కుతున్నట్లు, భక్తులు పుణ్య నదిలో స్నానాలు చేస్తున్నట్లు ఇలా కార్తీకశోభను ఓకే చిన్న ఉసిరికాయ మీద వేసాను . భక్తులందరికి కార్తీకమాసం శుభాకాంక్షలు. అందరికి ఆ శివయ్య ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను.

## భక్తులు దేవాలయాలు నదీ తీర ప్రాంతాల దగ్గర అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**పల్లె వెలుగు కర్నూలు క్రైమ్ అక్టోబర్** కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని మహిళలు దేవాలయాలలో దీపాలు వెలిగించి ఆ కార్తీక దీపాలను నదులలో , కెసి కెనాల్ లలో వదిలే సమయంలో మరియు నదీ తీర ప్రాంతాల దగ్గర స్నానాలు ఆచరించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదివారం తెలిపారు.కార్తీక పుణ్య స్నానాలు ఆచరించడానికి వెళ్ళే భక్తులు తమ వెంట చిన్న పిల్లలను తీసుకొని వెళ్లినట్లయితే జాగ్రత్తలు పాటించాలన్నారు. ఓర్వకల్ – శ్రీ కాల్వబుగ్గ రామేశ్వర శివాలయం , శ్రీ బ్రహ్మగుండేశ్వరం శివాలయం , నందవరం పియస్ పరిధిలోని గురజాల గ్రామ శివాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. పోలీసు వారు సూచించే నిబంధనలు భక్తుల రక్షణ, భద్రత కొరకేనని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్





**కర్నూలు పల్లె వెలుగు క్రైమ్ అక్టోబర్** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



## నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ రావు

**సి బెళగల్ పల్లెవెలుగు నవంబర్ 2** సి బెళగల్ మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా వేణుగోపాల్ రావు అదివారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ పనిచేసిన పరమేష్ నాయక్ బదిలీపై కర్నూలు విఆర్ కు బదిలీ అయ్యారు



# త్వరలో బందుకు పిలుపు నిచ్చిన జిల్లా సాధన ఐక్యవేదిక

**ఆదోని జిల్లా సాధనకై త్వరలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో బందుకు పిలుపు.**

**ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్.**

ఆదోని పల్లె వెలుగు నవంబర్ 2 ఆదోని జిల్లా ఏర్పాటు కోసం త్వరలోనే ఆదోని బంద్ చేయాలని ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక సమావేశంలో తీర్మానించడం జరిగింది. తేదీ వివరాలను త్వరలో ప్రకటిస్తాము. ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదోని జిల్లా డిమాండ్ ప్రజలలోకి ఎలా తీసుకుపోవాలనే దానిమీద ఆదోని ఏరియా ఆసుపత్రి వెనుక ఉన్న నూతన కార్యాలయంలో సమావేశం జరిగింది. కన్వీనర్ ఎ.నూర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ మాద్యమల ద్వారా ఆదోని జిల్లా డిమాండ్ ప్రజలలోకి తీసుకుపోవాలని నిర?యం తీసుకోవటం జరిగింది.ఆదోని జిల్లా సాధన పోరాటానికి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ సంపూర? మద్దతు ప్రకటించడం శుభపరిణామం. వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో యువత విద్యార్థులు మత పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు వచ్చి తమ సలహాలను సూచనలు తెలియజేశారు. ఖచ్చితంగా రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి ఆదోని జిల్లా సాధన ఉద్యమం వెళ్తుంది. ఆదోని జిల్లా కోసం డిమాండ్ చేయాలని మాజీ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు జనసేన ఇన్చార్జి మల్లప్ప మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ జైన్ డిమాండ్ చేశారు. ఆదోని జిల్లా కోసం సభ పెట్టాలని ఆదోని ఎమ్మెల్యే పార్థ సారథి సవాల్ విసిరారు. ఆదోని బళ్లారి జిల్లాలో ఉన్నప్పుడు బళ్ళారి అభివృద్ధి చెందింది, ఆదోని కర్నూలు జిల్లాలో ఉన్నప్పుడు కర్నూలు బ్రహ్మాండంగా అభివృద్ధి చెందింది. కానీ ఆదోనికి ఒరిగిందేమీ లేదు. కాబట్టి ఆదోని జిల్లా ఏర్పాటుతోనే ఆదోని ప్రాంత అభివృద్ధి సాధ్యం అని ప్రకాష్ జైన్ స్పష్టం చేశారు. అదేవిధంగా పాత్రికేయులు కూడా ఆదోని జిల్లా ఉద్యమానికి సంపూర? సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆదోని జిల్లా వస్తే తమ పెద్దరికం, అక్రమ ఆదాయం పోతుందని చాలామంది నాయకులు ఆదోని జిల్లాను అడ్డుకుంటున్నారు.ఈ కుట్రలు కర్నూల్ నుంచి కూడా జరుగుతున్నాయి కాబట్టి ప్రజల్లో ఆదోని జిల్లా డిమాండ్ పెరిగేకొద్దీ కుట్రలు విఫలమై ప్రభుత్వం కూడా జిల్లాకు అనుకూలంగా మారుతుందని ఆదోని జిల్లా కన్వీనర్ నూర్ అహ్మద్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఆదోని జిల్లా వల్ల మన వ్యాపారాల అభివృద్ధి తో పాటు ప్రతి ఒక్కరి జీవితాలు బాగుపడతాయని, ఆదోని బంద్ పిలుపుతో ఉద్యమం అందరికీ చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బిఎస్ పి కర్నూలు జిల్లా మాజీ కన్వీనర్ శాంత కుమార్ వివరించారు. ఆదోని జిల్లా సాధన కోసం చురుకుగా పోరాడతామని గ్రామాలకు ఉద్యమాన్ని తీసుకుపోవటంతో పాటు త్వరలో భారీ ర్యాలీ తీస్తామని విద్యార్థి సంఘాల నాయకులు తిరుమలేష్, ఉదయ్ ప్రకటించారు. ఆదోని షాహి జామియా మసీదు జునైద్ హాష్మి ఈ సభలో పాల్గొని ఆదోని జిల్లా కల సాకారం కావాలని ప్రార్థించారు. ఆదోని జిల్లా పోరాటానికి ముస్లిం మత సంఘాల తరఫున మద్దతు ఉంటుందని ప్రకటించారు. లబ్బయిక్ యూత్ సేవా సంస్థ నాయకులు మన్సూర్ మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటు కోసం నూర్ అహ్మద్ సంవత్సరాలుగా పోరాడుతున్నారని జిల్లా ఏర్పడితే ఆదోని ప్రాంత ప్రజలందరికీ లాభము కాబట్టి ప్రజలంతా ఆదోని జిల్లా ఉద్యమానికై ముదుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సమితి మండల కన్వీనర్ నరేంద్ర యాదవ్,షకీల్, సద్దాం హుస్సేన్, హాఫీజ్ ,పరమేష్ బిఎస్పి నాయకులు శాంతకుమార్ విద్యార్థి సంఘాలు పిడియస్ఓ నాయకులు తిరుమలేష్ డిఎస్ఎఫ్ నాయకులు ఉదయ్, బాలు , లబ్బాయిక్ సేవా సంస్థ మన్సూర్ మరియు స్థానికులు పాల్గొన్నారు.



# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

**రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ .**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి సీఐ రాజశేఖర్ రెడ్డి.**

ఆదోని పల్లె వెలుగు నవంబర్ 2 కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలలో రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



## జీవనం వ్రతం అయితే జీవితం నందనవనం అవుతుంది



కర్నూలు బ్యూరో. నవంబరు 02 . (పల్లె వెలుగు ):జీవనాన్ని కూడా ఒక వ్రతంగా కొనసాగించినపుడే జీవితం నందనవనం అవుతుందని, వర్ధమాన కాలంలో యాంత్రికమైన జీవనం వలన సమాజం రోగగ్రస్తం అవుతున్నదని ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ స్వామి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో కర్నూలు నగరం, మాధవనగర్ లోని శ్రీ శివరామాలయం నందు జరుగుతున్న ధార్మిక సప్తాహంలో భాగంగా నాలుగవరోజు "ద్వాదశి విశిష్టత - చాతుర్మాస్య వ్రత ప్రభావం" అనే అంశాన్ని గురించి భక్తులకు వివరించారు. ప్రవచనానికి ముందు శ్రీరంగపారాయణ బృందం బిలకంటి మురళి ఆధ్వర్యంలో హనుమాన్ ఛాలీసా, విషు? సహస్ర నామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, అర్చకులు వేణు స్వామి, కమిటీ అధ్యక్షులు రాఘవేంద్ర కుమార్, కార్యదర్శి కోటేశ్వరరావు, కోశాధికారి రాజశేఖర్ రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులా.. మజాకా..!

**20 సంవత్సరాల క్రితం డి. ఫారాలు ఇచ్చారు**

**ఇళ్ల స్థలాలు చూపడంలో ఆదమరచారు**

**నాడు ఇచ్చిన డి. ఫారాలు తూచ్**

**నేడు కొత్త పాటకు శ్రీకారం**

**దిక్కుతోచక కోర్టు మెట్లెక్కిన బాధితులు**

**హైకోర్టులో 28428/2025 నెంబరుగా కేసు నమోదు**

**స్టే ఇచ్చిన హైకోర్టు ధర్మాసనం**

**హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కేశారు.**

ఒంటిమిట్ట నవంబర్ 2 పల్లెవెలుగు ప్రతినిధి: ఊరు చుట్టూ సోమశిల ముంపు జలం.. ఉన్న కాస్త పొలం జలమయం.. విషపురుగులతో దినదిన గండం.. పగలనక, రాత్రనక ముంపు గ్రామ ప్రజలు పడుతున్న బాధలు వర?నాతీతం.. అధికారులు, పాలకుల ఆసరా కోసం ఎదురుచూసిన అభాగ్య జనం.. ఈ అభాగ్యులు పడుతున్న బాధలను గ్రామపంచాయతీ కార్యదర్శి స్వయంగా పరిశీలించి ఉన్నత అధికారులకు తన దస్తూరితో నివేదిక సమర్పించిగా.. అది చూసిన రెవెన్యూ అధికారులు ముంపువాసుల మొర ఆలకించి.. ఒకటా రెండా దాదాపు 20 సంవత్సరాల క్రితం ముంపువాసులకు ఇళ్ల పట్టాలు ఇచ్చి డి. ఫారాలు అందజేశారు. నాడు ముంపువాసులకు డి. ఫారాలు ఇచ్చారే గాని, వారికి ఇళ్ల స్థలాలు చూపడంలో అధికారులు ఆదమరచారు. తూచ్.. తూచ్.. రెవెన్యూ అధికారులు ముంపు వాసులకు ఇళ్ల పట్టాలు పేరుతో డి. ఫారాలు ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డులో లేదని బుకాయించి, నేడు అదే స్థలంలో స్థానిక అధికార పార్టీ నాయకుల స్వార్థ రాజకీయానికి తలూపి.. వారి మాటను శిలా శాసనంగా భావించి కొత్త పాటకు శ్రీకారం చుట్టారు. రెవెన్యూ అధికారుల మొండివైఖరి పట్ల నిస్సహాయులై దిక్కుతోచక బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ధర్మాసనం ముంపువాసుల మొర ఆలకించి స్టే ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా మా పైనే కోర్టుకెక్కుతారా అంటూ రెవెన్యూ అధికారులు ముంపువాసులపై కక్షసాధింపు చర్యకు ఒడిగట్టారు. ఎవరి మాటలను లెక్కచేయకుండా మండల రెవెన్యూ యంత్రాంగం మూకుమ్మడిగా కదిలొచ్చి తాము ముందుండి డోజరు పెట్టి ముంపువాసులు వేసుకొన్న పునాదులను నేలమట్టం చేసి, వామిదొడ్ల కంచెలను తొలగించి, ముంపువాసులలో దడ పుట్టించి భయోత్పాతాన్ని కలిగించిన సంఘటన వైయస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో శనివారం చోటుచేసుకొంది. శనివారం ఈ పని రెవెన్యూ అధికారులు ముందుండి సాగించగా... ఆదివారం రెవెన్యూ అధికారులు లేకపోయినా స్థానిక అధికార పార్టీ నాయకులు తాము ముందుండి ఎవరు అడ్డు తగిలినా వారిపై అక్రమ కేసులు బనాయించడానికి అన్ని సిద్ధం చేసుకుని అదే స్థలంలో యంత్రాలతో చదును చేసి ట్రాక్టర్లతో మట్టి బయటికి తోలడం చూస్తే ఒంటిమిట్ట మండలంలో అధికార పార్టీ నాయకుల హవా ఎలా కొనసాగుతుందో అవగతమవుతుంది. బ్యాక్ వాటర్ బాధితులకు ఇచ్చిన ఇళ్ల పట్టాలకు ఆనుకొని ఏటవాలుగా ఉన్న గుట్టను తవ్వి మైదానం ఏర్పరచి పాఠశాల నిర్మించాలన్నది అధికారుల వ్యూహం. పాఠశాల నిర్మితయోగ్యం గాని ప్రదేశాన్ని అధికారులు ఎంచుకోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏటవాలుగా ఉన్న గుట్టను అతి కష్టం మీద తొలగించినా సంబంధిత అధికారుల ఆమోదముద్ర లభించడం కష్టతరం. ఈ విషయం అధికారులకు తెలుసు. గత సార్వత్రిక ఎన్నికలలో తమ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేశారన్న ఒకే ఒక కారణం చూపి ఎలాగైనా వైరి వర్గాన్ని ఇబ్బందులకు గురి చేయాలని స్థానిక అధికార పార్టీ నాయకులకు దుర్బుద్ధి పుట్టి ఈ పనికి ఒడిగట్టారని ఆరోపణలు వస్తున్నాయి. వారు గుట్టను తవ్వి వర్షపు నీరు ప్రవహించే వంకలను సైతం పూడ్చివేయడం చూసి ముంపు బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఒక దశలో బ్యాక్ వాటర్ బాధితులను మండల రెవెన్యూ కార్యాలయానికి తహసీల్దార్ దామోదర్ రెడ్డి పిలిపించి మీకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చి వెనక్కి పంపడం చెప్పుకోదగ్గ అంశం. అధికారులు తమకు న్యాయం చేస్తారని మీమాంసలో పడ్డ ముంపు వాసులకు చుక్కెదురైంది. వారి ఆశలు అడియాసలయ్యాయి. అధికార పార్టీ నాయకుల తొత్తులై రెవెన్యూ అధికారులు చేస్తున్న దురాగతంపై మండల ప్రజలు సైతం విస్మయం చెందడం విశేషం. వివరాలలో కెలితే..... వైయస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలోని పెన్నపేరూరు గ్రామ పంచాయతీలోని తప్పెటవారిపల్లి, పెన్నపేరూరు గ్రామపొలాలు సోమశిల వెనుకజలాలలో మునకకు గురైన విషయం అధికారులకు తెలిసిన విషయమే. నాడు ముంపువాసులు పడుతున్న కష్టాలను స్వయంగా పరిశీలించి 20 సంవత్సరాల క్రితం పెన్నపేరూరు గ్రామ పొలం సర్వే నెంబర్ 296 లో రెవెన్యూ అధికారులు ముంపు వాసులకు ఇళ్ల పట్టాలు ఇచ్చి డి. ఫారాలు అందజేశారు. సరిగ్గా నెల క్రితం పాఠశాల నిర్మాణం పేరుతో ముంపువాసులకు ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో ముంపువాసులు వేసుకొన్న వామిదొడ్ల కంచెను తొలగించి దహనం చేయడంతో మాకు అన్యాయం చేయొద్దని బ్యాక్ వాటర్ బాధితులు అధికారులను వేడుకొన్నారు. జిల్లా కలెక్టరుకు వినతి పత్రం అందజేసి తమకు జరిగిన అన్యాయాన్ని తెలుపుకొని న్యాయం చేయాలని వేడుకొన్నారు. అధికారపార్టీ నాయకులు రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో తమకు న్యాయం జరగడం కోసం ముంపువాసులైన దున్నుతల రాజగోపాల్ రెడ్డి, గజ్జల రజినమ్మ, గజ్జల కామాక్షిగారి పార్వతమ్మ, గజ్జల కామాక్షి గారి ఇంద్రమ్మ, గజ్జల రామలక్షుమ్మలు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో 28428/2025 నెంబరుగా కేసు నమోదయింది. వీరి మొర ఆలకించి హైకోర్టు ధర్మాసనం స్టే ఇస్తూ ఉత్తర్వులు సంబంధిత అధికారులకు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను తుంగలోతొక్కి ఒంటిమిట్ట మండల రెవెన్యూ అధికారి దామోదర్ రెడ్డి తమతోటి అధికారులైన మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అంజి, పంచాయతీ సెక్రటరీ పరిమళ తదితర సిబ్బందిని వెంటబెట్టుకొని ముంపువాసులను ఉద్దేశించి మాపైనే కోర్టుకు వెళతారా ఇప్పుడు మీకు దిక్కున్న చోట చెప్పుకోపోండి.. ఎవరొచ్చి ఆపుతారో అదీ చూస్తా అంటూ పెన్నపేరూరు గ్రామ పొలం సర్వే నెంబర్ 296 లో ముంపువాసులు వేసుకొన్న పునాదులను డోజరుతో నేలమట్టం చేశారు. సాయం అందించవలసిన అధికారులే ఇలా చేయడం చూసి ఇది ప్రజా ప్రభుత్వమేనా అని ముంపువాసులు ప్రశ్నిస్తున్నారు. తమ గోడు ఆలకించకుండా అధికారులు ఇష్టారీతిగా వ్యవహరించడం మంచిపద్ధతి కాదని ముంపు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మా మొర ఆలకించి మాకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తప్పెటవారిపల్లి, పెన్నపేరూరు గ్రామ ముంపువాసులు వేడుకొంటున్నారు.



## స్వర్గీయ బివి మోహన్ రెడ్డి జయంతి

నందవరం పల్లె వెలుగు నవంబర్ 2 నందవరం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ బివి మోహన్ రెడ్డి జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బివి మోహన్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నందవరం మండల టీడీపీ అధ్యక్షులు ఖాసీం వలి మాట్లాడుతూస్వర్గీయ బివి మోహన్ రెడ్డి భౌతికంగా లేకపోయినాఅయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఆయన్ను ఎప్పటికీ గుర్తు చేస్తూనే ఉంటాయని అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం అభివృద్ధి బివి మోహన్ రెడ్డి హయాంలో జరిగిందని, ఇప్పుడు అయన వారసుడు బివి జయ నాగేశ్వర రెడ్డి అదే తరహాలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. బివి మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ శ్రేణులను సొంత కుటుంబం సభ్యుల కంటే ఎక్కువగా చూసుకునే వారని, అయన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## 25 మద్యం సీసాలు స్వాధీనం.... ఎస్సై మహమ్మద్ రఫి.

రుద్రవరం. పల్లె వెలుగు : ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా అమ్ముతున్న 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం గ్రామానికి చెందిన కానాల తిమ్మయ్య అనే వ్యక్తి ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా మద్యం సీసాలు విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో అతనిని అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.




# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 'కోటి సంతకాల సేకరణ'



## కల్లూరు అర్బన్?లో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు అర్బన్: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర?యానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'రచ్చబండ – కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం నేడు కల్లూరు అర్బన్ 33వ వార్డు, పాత కల్లూరు ఊరువాకిలి వద్ద ఉధృతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

**ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ:** కార్యక్రమంలో భాగంగా కాటసాని రామ్ భూపాల్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలందరి చేత సంతకాలు సేకరించారు. వైయస్సార్సీపీ సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిర?యంపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై కాటసాని రామ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. "వైఎస్ జగన్ హయాంలో కోవిడ్ తర్వాత ఏడు కళాశాలలు పూర్తి చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలోనే ఐదు మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెచ్చాం. నిర్మాణాలు పూర్తయినా ఎన్నికల కోడ్తో రెండు కళాశాలలు అందుబాటులోకి రాలేకపోయాయి," అని తెలిపారు.అయితే, "కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ (%ఋా%) పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారు. ఇది పేదలకు వైద్య విద్యను దూరం చేయడమే" అని ఆవేదన వ్యక్తం చేశారు. "లక్షల కోట్ల ఆదాయం వచ్చేలా చంద్రబాబు తన బంధువులు, పార్టీ వాళ్లకు కళాశాలలను అప్పగించడానికి కుట్ర చేస్తున్నారు. ఈ నిర?యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు పేదలకు వైద్య విద్య దూరం అవుతుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండాల్సిన కళాశాలలను ప్రైవేట్పరం చేస్తే ప్రజలకు వైద్యం కూడా దూరం అవుతుంది," అని ఆయన హెచ్చరించారు.

**గవర్నర్కు కోటి సంతకాలు సమర్పణ:** చంద్రబాబు తీరు, కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా తాము కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కాటసాని రామ్ భూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. "రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్ను కలిసి అందజేస్తాం" అని ప్రకటించారు. సీఎం చంద్రబాబు కుట్రలకు అడ్డుకట్ట వేసే బాధ్యతను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ ప్రజా ఉద్యమంలో మేధావులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, యువత, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలు పాల్గొనాలని కోరుతూ, "అందరూ కలిసికట్టుగా ప్రభుత్వం మెడలు వంచుదాం" అని పిలుపునిచ్చారు.ష ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక , స్థానిక కార్పొరేటర్ నరసింహులు , కల్లూరు అర్బన్ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, వార్డులోని మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తూరు సుబ్బరాయునిలో కార్తీక మాస ఆదివారం రోజున ప్రత్యేక పూజలు..!



**-దాతలు సహకారంతో భక్తులకు ప్రసాదం పంపిణీ.**
**-కార్తీక మాస పౌర్ణమి 5న సంతానం లేనివారికి ఒడి బియ్యం కార్యక్రమం.**
**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ**

పాణ్యం. ఎస్.కొత్తూరు. నంద్యాల ప్రతినిధి. నవంబరు 02 .పల్లెవెలుగు పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష? ఆధ్వర్యంలో కార్తీక మాస ఆదివారం సందరరేగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో స్వామివారికి గందం అభిషేక పూజలు, మహా రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందరరేగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందరరేగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ సర్వ మంగళకర మాసమైన కార్తీక మాసమును పురస్కరించుకుని కొత్తూరు సుబ్బరాయునిలో ఉదయం నుంచి భక్తులు మరియు అయ్యప్ప, శివ స్వాములు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన వేలాదిమంది స్వామివారి భక్తులకు దాతల సహకారంతో ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి క్షేత్రంలో కార్తీక మాస పౌర?మి సందరరేగా నవంబర్ 5 బుధవారం రోజున సంతానం లేనటువంటి వాళ్లకి ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గత ఏడు సంవత్సరాలుగా



ఆలయ అర్చకులు కంపమల్ల నాగ పుల్లయ్య శర్మ, కంపమల్ల వీరయ్యశర్మ మరియు కంపమల్ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఒడి బియ్యం పోయించుకోనే మహిళలు కుట్టినటువంటి బ్లౌజ్ (ఒకటి), శారీ, పెట్టికోట్ (ఒకటి, "రంగు నలుపు తెలుపు లేకుండా") తీసుకొని ఉదయం 8 గం.ఎ నుంచి మధ్యాహ్నం 2 గం.ఎ లోపు వచ్చి ఒడి బియ్యం కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతున్నాము.



## బీవీ మోహన్ రెడ్డి ఎన్నటికీ ప్రజల గుండెల్లో జీవిస్తారు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 2 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో దివంగత మాజీమంత్రి బీవీ. మోహన్ రెడ్డి చేసిన నిస్వార్థ సేవలు, అభివ ృద్ధి రూపంలో కనబడుతూనే ఉన్నారు. బీవీ మోహన్ రెడ్డి అనే మహా నాయకుడు ఎన్నటికీ చనిపోడు. ఎమ్మిగనూరు ప్రాంత ప్రజల హ ృదయాల్లో ఎప్పటికీ బ్రతికే ఉంటారు అని ఆయన తనయుడు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం బీవీ. మోహన్ రెడ్డి 76వ జయంతి సందరరేగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు. బీవీ మోహన్ రెడ్డి దారిలో పయనం చేసి ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీవీ మోహన్ రెడ్డి చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో వ్యవసాయ కార్యాలయం.



రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రం రుద్రవరంలోని వ్యవసాయ కార్యాలయము పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన కార్యాలయము పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఇందులో విధులు నిర్వహించడానికి సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. కార్యాలయ భవనం పై భాగంలో పూర్తిగా దెబ్బతిని భారీ వర్షాలు కురిసిన సమయంలో పై పెచ్చులు ఊడి నీరు కారుతూ ఉండడంతో కార్యాలయంలోని ఫైళ్లు, కంప్యూటర్ లు దెబ్బతినే అవకాశం ఉండడంతో అధికారులు వాటిపై కవర్లు ఉంచి విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కార్యాలయ భవనము ఎప్పుడు కూలుతుందోనని భయంతో సిబ్బంది విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే వ్యవసాయ కార్యాలయంకు నూతన భవనాన్ని నిర్మించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## నంద్యాల పట్టణ కేంద్రంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు.

**30 మంది మైనర్లకు కౌన్సిలింగ్ 1,50,000/- జరిమాన.**
**నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా .**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షెరాన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఎ ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ సూచనలతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు పట్టణ కేంద్రంలో మైనర్లు వాహనాలు నడపడం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. ఈ సందరరేగా 30 మంది మైనర్లు చట్టవిరుద్ధంగా %శీ ష్ట్రవవశ్రీవతీం% వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి, ఒక్కొక్కరికి 5,000/- రూపాయల చొప్పున 1,50,000/- జరిమాన విధించడంతో పాటు వారిని తల్లిదండ్రులు, సంరక్షకులను స్టేషన్ వద్దకు పిలిపించి రహదారి భద్రత, మైనర్ల వాహన నడపడం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు మరియు బాధ్యతగల పర్యవేక్షణ అవసరంపై అవగాహన కల్పించారు. అదనంగా, మైనర్లకు ట్రాఫిక్ నియమాలు మరియు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

## తెర్నేకల్లు డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి సేవలు మరువలేనివి

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి.**



ఆదోని పల్లె వెలుగు నవంబర్ 2 దేవనకొండ మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామం విశ్రాంత ప్రొఫేసర్ డాక్టర్ పాటీల్ సూర్య నారాయణ రెడ్డి గ్రామానికి చేసిన సేవలు మరవలేనివని రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి తెలియజేశారు, ఆయన ఆదివారం తెర్నేకల్ గ్రామానికి చేరుకొని కీ .శే. సూర్యనారాయణ రెడ్డి సంస్మరణ దినం సందరరేగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ పాటీల్ సోమిరెడ్డి, పాటీల్ శేషమ్మ గార్ల పెద్ద కుమారుడు పాటిల్ సూర్యనారాయణ రెడ్డి, వైద్య రంగంలో ప్రొఫెసర్ గా ముంబాయి ఆసుపత్రి లో 30 సంవత్సరాలు ప్రొఫీసర్ గా పనిచేసి, ఉత్తమ వైద్యులుగా మన్ననలు అందుకొని పదివి విరమణ పొందారని. పదవి విరమణ పొందిన అనంతరం సొంత గ్రామమైన తెర్నేకల్లు గ్రామానికి వైద్య సేవలు అందించిన, దాత గా ఆయన దేవాలయగోపుర నిర్మాణ%శీ% కట్టి%శీ%చి ప్రజల మనుసులో మంచి సేవకుడిగా గుర్తుండిపోయారని, తెర్నేకల్ సురేందర్ రెడ్డి కొనియాడారు,ఈ కార్యక్రమంలో శేషాద్రి రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, సర్పంచ్ అరుణ్ కుమార్,బెల్ ఈరన్న, యం.పీ.టి.సి నామల శ్రీను, మాజీ యం.పీ.టి.సి కురువ ఈరన్న,వాల్మీకి రాఘవేంద్ర, మరియు గ్రామంలోని పెద్దలు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి వారికి పట్టు వస్త్రాలు







మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రం నుంచి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆదివారం మహానంది దేవస్థానం తరుపున ఆనవాయితీలో భాగంగా బ్రహ్మంగారి జయంతిని పురస్కరించుకొని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి,వేద పండితులు హనుమంతరాయ శర్మ, అర్చక బ ృందం కడప జిల్లాలోని బ్రహ్మంగారి మఠం చేరుకుని స్వామివారికి పట్టు వస్త్రాలను అందజేశారు. మఠం ప్రతినిధి ఈశ్వరాచారి, సిబ్బంది మహానంది దేవస్థానం వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మహానంది ఈవోకు వేద ఆశీర్వచనం చేయించారు.

# పాత్రికేయులను అవమానించిన డీటీ రఘువీర్ పై చర్యలు తీసుకోవాలి

**వి.విజయ్ కుమార్,పి.నాగేంద్ర,యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక సభ్యులు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా,గోనెగండ్ల మండలం, తహసీల్దార్ కార్యాలయంలో పాత్రికేయు లను అవమానించిన డీటీ రఘువీర్ పై తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి,చర్యలు తీసుకోవాలని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక సభ్యులు వడ్డెమాన్ విజయ్ కుమార్, పి నాగేంద్రలు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.భారతదేశంలో నాల్గవ స్తంభం అని పిలవబడుతున్న పాత్రికేయులను అవమానించడం అంటే రాజ్యంగాన్ని అవమానించినట్లే అని అభిప్రాయపడ్డారు.డిటి రఘువీర్ అనే ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఈ విషయం తెలియకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రెవిన్యూ వ్యవస్థలో ఎలాంటి బాగోతాలు జరుగుతున్నాయో ప్రతి పాత్రికేయుడు గమనిస్తున్నారు. అయితే...ఎందుకు పాత్రికేయులు సమన్వయం పాటిస్తున్నారో అర్థం చేసుకోలేక,పాత్రికేయులను కించపరిచే విధంగా తమ అవినీతిని పాత్రికేయులు ఎక్కడ బహిరంగం చేస్తారనే భయంతో రెవిన్యూ అధికారులు ప్రదర్శించిన ఇలాంటి కుట్ర రాజకీయాలను గమనిస్తూనే ఉన్నారు.కనీసం ఇప్పటికైనా రఘువీర్ పాత్రికేయుల పట్ల వ్యవహరిం చిన తీరును తాను ఆత్మ విమర్శ చేసుకోవాలి.బహిరంగంగా పాత్రికేయుల కు క్షమార్పణ కోరాలి.లేని పక్షంలో జిల్లా లోని మీడియా ప్రతినిధులు,పాత్రికేయు లు రఘువీర్ విధానంపై ప్రత్యేకంగా స్ట్రింగ్ ఆపరేషన్ చేయాల్సి వస్తుంది.అది జరగకుండా...తన నిర?యం ఒక మంచి నిర?యం చేసుకోవాలి.లేదంటే తన భవిష్యత్ ను ఏ ప్రభుత్వ ఉద్యోగి కాపాడ లేడు.ఇదీ వాస్తవం...సమాజంలో ప్రతి మనిషి తప్పు చేస్తాడు...చేసిన తప్పుకు పశ్చాతాపం పొందడం మంచి మనిషి మార్గం,కాని పశ్చాతాపం పొందకుండా, అహంకారం ప్రదర్శించిన అధికారులు ఎందరో...చేసిన తప్పుకు శిక్ష అనుభవిం చక తప్పలేదు.ఈ విషయం గుర్తించి, తాను పశ్చాతాపం పొందాలని యునైటె డ్ జర్నలిస్ట్ ఫోరం కోరుతోంది.అప్పటికి తాను దౌర్జన్యం ప్రదర్శిస్తే...ఎవరు తీసుకున్న గోతిలో వారే పడతారు అన్న సామెతను రఘువీర్ అనుభవించా ల్సిందే.ఇదీ తథ్యం అని వారు మండిపడ్డారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వ మెడలు వంచుతాం

**వంకదార పెద్ద.సుబ్బ సత్యనారాయణ**



శిరివెళ్ళ :- పల్లె వెలుగు మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి,ఆళ్ళగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గంగుల - (నాని) ఆదేశాల మేరకు ప్రభుత్వ నిర?యానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శిరివెళ్ళ మండల ఆర్యవైశ్య ప్రముఖులు వంకదార పెద్ద సుబ్బ సత్యనారాయణ ఆధ్వర్యంలో సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందరరేగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప మాట్లాడుతూ పేద విద్యార్థుల భవిష్యత్తుకు వైయస్ఆర్‌సీపీ అండగా నిలుస్తుందని కోటి సంతకాల ప్రజా ఉద్యమం ప్రభుత్వ నిర?యాన్ని మార్చుకునే విధంగా కొనసాగుతోందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ ఆదేశాలు మేరకు ఈ నెల 28 న జరగబోయే మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రజా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో 10 వేల పుట్టమన్ను శివలింగాలతో ప్రత్యేక పూజలు.



రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండల కేంద్రానికి సమీపంలో గల నల్లమల్ల పర్వత శ్రేణులలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కార్తీక మాసం ద్వాదశి సందరరేగా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది. ఈ సందరరేగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 10 వేలకు పైగా పుట్టమన్ను శివలింగాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా, సుమారు 200 మందికి పైగా మహిళలు తొలుత పుట్టకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ఆ మట్టిని సేకరించారు. అనంతరం ఆ పుట్టమన్నుతో చిన్న చిన్న శివలింగాలను తయారు చేసి, వాటికి ప్రత్యేక పూజలు చేసి, భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. పుట్టమన్ను శివలింగాల పూజానంతరం, భక్తులు ఉత్సాహంగా లక్ష్మీనరసింహస్వామికి అభిషేకం నిర్వహించారు. అలాగే అమ్మవారికి వడిబియ్యం సమర్పణ, మరియు అన్నదానం కార్యక్రమాలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నల్లగట్ల వెంకటేశ్వర్లు, పసుపుల వీరయ్య, క ృష?ం లోకేష్, ఎల్లంపల్లి చంద్ర, కానాల నరసింహులు, మౌలాలి రెడ్డి, మేడ భరత్ కుమార్, లింగం వెంకటరంగనాయకులు, నల్లగట్ల వెంకట సత్యనారాయణ, పెరుమాళ్ళ నరసింహయ్య, కేసి నరసింహులు తదితరులతో పాటు రుద్రవరం మరియు మండలం పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి.

## నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన నంద్యాల జిల్లా ఐఎంఏ కార్యదర్శి డా. మహమ్మద్ రఫీ.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా నూతన ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన ప్రముఖ వైద్యులు డాక్టర్ మహమ్మద్ రఫీ ఈరోజు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారిని నంద్యాల టీడీపీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వైద్యులు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. "నంద్యాల జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ఐఎంఏ కి ప్రభుత్వం తరపున, నా తరపున పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని" ఆయన తెలిపారు. ?ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## వ్యక్తి ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన తిరువాయిపాటి భరత్ (25) అనే వ్యక్తి ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయారని మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. తిరువాయిపాటి భరత్ అనే వ్యక్తి శుక్రవారం ఇంటి నుండి బయటకు వెళ్లి ఎవరికి చెప్పకుండా వెళ్ళి తిరిగి రాలేదన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇతని ఆచూకీ తెలిసిన యెడల మహానంది ఎస్సై 9121101093 నెంబర్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## అందరి సహకారంతో అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే జిఎస్ఆర్



**భూపాలపల్లి నవంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజలు,అధికారులు అందరి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం ఘనపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న కాంపౌండ్ వాల్, షాపింగ్ మాల్ నిర్మాణ పనులకు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. గాంధీనగర్ %--% జంగాలపల్లి రోడ్డుకు రూ. 20 కోట్ల నిధులు, హనుమాన్ కట్ట నుండి కొత్తపల్లి వరకు రూ. 18 కోట్ల నిధులతో సిడీఎఫ్ నిధులతో పాటు కేంద్ర, నిధులతో మండల కేంద్రాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తున్నామని కోటగుళ్ళు, రెడ్డిగుళ్లతో పాటు గణపురం టూరిజం అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలోనో కాటేజిలతో పాటు బోటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్టేషన్ ఆవరణలో 2 ఎకరాల స్థలం ఉందని అందులో పోలీసుల క్వార్టర్స్ నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సంపత్ రావు, సిఐ కరుణకర్ రావు, ఎస్సై రేఖ అశోక్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కోట గుళ్ళు కార్తీక దీపోత్సవానికి ఆలయ నిర్వాహకులకు ఆహ్వానం





**భూపాలపల్లి నవంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 5 న బుధవారం సాయంత్రం కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించే కార్తీక దీపోత్సవానికి కోటగుళు ్ళ ఆలయ నిర్వహకులు పరకాల లలిత లలిత నర్సింగ్ హెూమ్ నిర్వాహకులు, రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి రాజేశ్వరప్రసాద్ దంపతులను కోట గుళ్ళు గోశాల నిర్వాహకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం ఆహ్వానించింది. గత 13 సంవత్సరాలుగా ఆలయంలో నిర్వహించే దీపోత్సవానికి డాక్టర్ దంపతులు తమ సహాయ సహకారాలు అందజేస్తున్నారు. 21 వేల దీపాలతో నిర్వహించే దీపోత్సవానికి హాజరుకావాలని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆహ్వానించింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు.

## దీపోత్సవానికి చక్రవర్తి హాస్పిటల్స్ నూనె క్యాన్ల వితరణ



**భూపాలపల్లి నవంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 5 బుధవారం సాయంత్రం నిర్వహించే దీపోత్సవానికి హనుమకొండ చక్రవర్తి హాస్పిటల్స్ నిర్వాహకులు నూనె క్యాన్లను అందజేశారు. కార్తీకదీపోత్సవానికి నూనె క్యాన్లను అందజేసిన చక్రవర్తి హాస్పిటల్స్ యాజమాన్యానికి కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## బొల్లంపల్లి పల్లె దవఖానకు మోక్షం ఎప్పుడో.!




**వెల్దండ నవంబర్ 02, పల్లె వెలుగు దినపత్రిక:** గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం పల్లె దవఖానాల ను నిర్మించింది. ఇందులో భాగంగానే మండలంలో 6 పల్లె దవఖానాలను నిర్మించారు. ప్రతి దవాఖానాకు 16 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. పనులు పూర్తయి చాలా రోజులు గడిచినప్పటికీ ప్రారంభానికి నోచుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దవాఖాన బొల్లంపల్లి, చల్లపల్లి, బండోనిపల్లి, ఉబ్బల గట్టు, గానుగట్టు, అంకమోనికుంట గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడనునుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు. తాత్కాలిక భవనంలో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి దవఖానను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలో ఎమ్మెల్యే తో పాటు వెల్దండ నాయకులు.



**వెల్దండ , నవంబర్ 2 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు ప్రచారంలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని యూసుఫ్ గూడా పరిధిలోగల కృషా?నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రచారంలో కసి కసిగా తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ఆదివారం టమాటాల వ్యాపారితో చేతి గుర్తుకు ఓటు వేయాలని, కొద్దిసేపు టమోటాలు అమ్మతూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, కేస మల్ల కృష?, జర్పుల శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంత పేదల ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తున్న.. సుంకిరెడ్డి.



**కల్వకుర్తి నవంబర్ 02 పల్లె వెలుగు దినపత్రిక:(ప్రతినిధి రామానుజన్):** కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామంలో ఐక్యత పౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కాగా 300 మందికి పైగా వైద్య శిబిరానికి హాజరయ్యారని, వరిలో 259 మందికి విజయవంతంగా రక్త పరీక్షలు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి మాట్లాడుతూ.. ఐక్యత ఫౌండేషన్ ద్వారా సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా అనే కార్యక్రమంతో నియోజకవర్గం నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకు ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచామని, ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని, వీటితో పాటు గ్రామీణ ప్రాంత నిరుపేద కుటుంబాలను ఆర్థిక భారంతో వైద్య పరీక్షలు నిర్లక్ష్యం చేస్తున్నారనే ముఖ్య ఉద్దేశంతో వ్యాధులను ప్రారంభ దశలోని గుర్తించి వారికి తగిన మందులు పంపిణీ చేశామని తెలిపారు. మా ఆరోగ్యానికి అండగా నిలిచిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేసిన సహాయానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగమయ్య, బంగారయ్య, మధు, కృష?య్య, మల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కేశవులు, రవి నంద్య నాయకులతో తో పాటు ఎల్లికట్ట గ్రామస్తులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో సిద్ధ గోని రమేష్ గౌడ్.



**వెల్దండ నవంబర్ 02 పల్లె వెలుగు దినపత్రిక:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సిద్ధ గొని రమేష్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ లతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో ప్రచారంలో పాల్గొని మాగంటి సునీత గోపీనాథ్ గారి కారు గుర్తుకు మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి జూబ్లీహిల్స్ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సిద్ధ గొని రమేష్ ఓటర్లను అభ్యర్థించారు.



## జాబ్ క్యాలెండర్ తక్షణమే ప్రకటించాలి డివైఎఫ్ఐ,



**నెల్లూరు పల్లె వెలుగు నవంబర్ 2** రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో ఖాళీల ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న డిమాండ్ చేశారు. ఆదివారం నెల్లూరు జిల్లా డివైఎఫ్ఐ 21వ మహాసభలను ప్రారంభించారు. ముందుగా డివైఎఫ్ఐ 21వ జిల్లా మహసభలు ప్రారంభ సూచికగా జిల్లా అధ్యక్షులు బి. నరసింహ జెండాను ఆవిష్కరించారు. ఈ మహసభకు అధ్యక్ష వర్గంగా గోను చైతన్య, యు. ప్రసాద్, నర్సింహ వ్యవహరించారు. ఈ సందరరేగా జి. రామన్న మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో లక్షకు పైగా ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టో పెట్టిన విధంగా ఇరవై లక్షల ఉద్యోగాలు ఇది అమలు చేసేదాక నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన 4.71 లక్షల ఉద్యోగాలు పెద్ద బూటకం అని దమ్ముంటే వాటి వివరాలు చెప్పాలని ఒక్క డీఎస్సీ మినహ ఏ ఉద్యోగాలు ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల పేరుతో భూ మాఫియా జరుగుతుందన్నారు. ఇప్పటిదాకా ఇచ్చిన భూముల్లో ఎన్ని పరిశ్రమలు వచ్చాయో స్థానికులకు ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, మద్యం వినియోగం పెరిగిందని దీనికి పరిష్కారాన్ని వెతకల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. యువతకి క్రీడల వైపు ప్రోత్సాహించడం, ఉద్యోగాలు కల్పించడం ఒక మార్గమని అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. బెట్టింగ్ యాప్ లను నిషేధించాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎం. మోహనరావు మాట్లాడుతూ అవినీతి అంతం డివైఎఫ్ఐ పంతం అనే నినాదంతో యువత పని చేయాలని కోరారు. జిల్లాలో నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతోందని భారి ప్రభుత్వరంగ పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బెట్టింగ్ యాప్ లను నిషేధించాలని డిమాండ్ చేశారు. యువజన విధానం తీసుకోరావాలని డిమాండ్ చేశారు. మహసభలో కార్యదర్శి నివేదికను జిల్లా కార్యదర్శి యంవి రమణ ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు యు. ప్రసాద్, ఎన్. మాదవ్, ఎస్ కె. ఫయాజ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు బివి మోహన్ రెడ్డి 76వ జయంతి



**నందవరం పల్లె వెలుగు నవంబర్ 2** నందవరం మండలంలో కనకవీడు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఎమ్మెల్యే డాక్టర్ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ బివి మోహన్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కనకవీడు గ్రామ అధ్యక్షుడు బోయ డబ్బా ఈరన్న మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భూత్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు మరియు ఐ టీడీపీ సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులు మరియు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## రాష్టంలో ప్రజలకే కాదు భక్తులకూ భద్రత కరువు

### వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి,,,,,,, ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు,,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 2** ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందిన ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, చంద్రబాబు ప్రభుత్వం వైఫల్యాలపై కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎర్రకోట రాజీవ్ రెడ్డి మరియు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకే కాదు, భక్తులకూ భద్రత లేకుండా పోయిందని వారు పేర్కొన్నారు చంద్రబాబు పరిపాలనలో ప్రతి వర్గం భయాందోళనలో జీవిస్తోందని, ప్రజలు స్వేఛగా బతికే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు బలైపోతున్నా, ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని వారు అన్నారు.

## తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది ఎమ్మెల్యే జిఎస్ఆర్



**భూపాలపల్లి నవంబర్ 02 పల్లె వెలుగు ప్రతినిధి:** మొంథా తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం టేకుమట్ల మండలంలోని గుమ్మడివెల్లి గ్రామంలో ఎమ్మెల్యే జీ.ఎస్.ఆర్ వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మొంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి, పత్తి, మిరప పంటలను పరిశీలించారు.ఎమ్యేల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. రైతులు అనేక కష్టాలు పడి పండించుకున్న పంట ఒక్క రాత్రిలో తుఫాన్ వల్ల నాశనం అయిందని . రైతుల చెమట చుక్కల విలువ తెలిసిన ప్రభుత్వం మనదన్నారు. తుఫాన్ తో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని, ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదు హామీ ఇచ్చారు సమగ్ర పంట నష్టం సర్వే చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. త్వరితగతిన పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వం వద్దకు నివేదిక పంపి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతులను ఆదుకునే బాధ్యత మంత్రికి లేదా?





**జూబ్లీహిల్స్ ప్రచారాలు చేయడం తప్ప...**
**ప్రజల కష్టాలు పట్టవా.**
**కొత్తగూడ గంగారం మండలాలలో అకాల వర్షంతో 200 ఎకరాల పంట నష్టం....**
**అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్...**
**ములుగు నియోజకవర్గ ఇంచార్జి మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి**

ములుగు జిల్లా బ్యూరో, నవంబర్ 02( పల్లె వెలుగు మొంథా తుఫాన్‌తో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎకరాకు రూ. 50,000 వేల నష్టపరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మొంథా తుపాను వల్ల పంట నష్టం జరిగి రైతులు కన్నీరు పెడుతుంటే కాంగ్రెస్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తురని వ్యాఖ్యానించారు. అకాల వర్షాల వల్ల కొత్తగూడ గంగారం మండలాల్లో 200 ఎకరాల పంట నష్టం జరిగిందని, నష్టం జరిగిన కూడా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచన వేసి రైతులను ఆదుకోవాలని ఆమె తెలిపారు. పంట చేతి కచ్చే సమయానికి వేల మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు. కొన్ని ప్రాంతాల్లో పంట నీట మునిగిపోతే, మరికొన్ని ప్రాంతాల్లో పంటలు కొట్టుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతుల బాధ వర?నాతీతమని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యంగా వరి పంట ఎకరానికి పెట్టుబడి రూ. 50,000వేలు ఖర్చు అవుతుందని, అందుకే రైతులకు ఎకారానికి రూ. 50,000 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కమ్మనబోయిన వేణు యాదవ్, బానోతు నెహ్రూ, భూపతి తిరుపతి, బానోతు వీరన్న, వాసం వెంకన్న, మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్, పుల్సం నారాయణ, బానోతు కిషన్ నాయక్, అజ్మీరా రమేష్, తక్కెల పల్లి దేవేందర్ రావు, వాసం రాములు, బానోతు పరమేష్, చింత అనిల్, కుంసోత్ వెంకట, అజ్మీరా రవి, ననుబోతుల లింగన్న, బోలా రమేష్, ఉల్లింగుల బాలకోమూరు, కొనుకటి ప్రశాంత్, కొమరం సిద్దు, బూర్కా శివాజీ ,యట్టి శ్రీను, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు





# రైతుకు దిక్కేది...

# మార్కెట్లో మాయాజాలం...

## ఆనక ప్రకృతి ప్రకోపం...
## మొంథా తుఫాన్ తో రైతుకు తీరని నష్టం.





కేసముద్రం, అక్టోబర్ 2 పల్లె వెలుగు ఎన్నో ఏళ్లుగా సమాజంలో మోసపోతూ, అన్యాయానికి గురయ్యే ఏకైక వ్యక్తి రైతు మాత్రమే... ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించినా కూడా కనీసం గిట్టుబాటు ధర కూడా పలుకక మార్కెట్ మాయాజాలంతో మోసపోతుంటే, నేనేమి తక్కువ అన్నట్లుగా ప్రకృతి ప్రకోపానికి గుర్తుగా మొంథా తుఫాన్ వచ్చి రైతన్నలను అతలాకుతలం చేసింది. బుధవారం కురిసిన భారీ వర్షాల వరద తాకిడితో ఎన్నో పంటలు నేలమట్టమయ్యాయి. సమాజంలో అన్ని వ్యవస్థలు సవ్యంగా ఉండడానికి రైతు మూలం, రైతు చేసే సాగు మూలం. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు అనేక పంటలు వేల ఎకరాలలో ఇంకా నీటిలోనే మునిగి ఉన్నాయి. ప్రభుత్వం తీసుకునే చర్యలపై రైతుల ఆశలు నిలిచి ఉన్నాయి. చూద్దాం ఏం జరుగుతుందో.

## రైతు కేంద్రంగా ప్రణాళికలు రచించాలి
## సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయం చేసే రైతు కేంద్రంగా ప్రణాళికలు రూపొందిస్తేనే తప్ప రైతు అభివృద్ధి జరగదని, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సాగు చేస్తున్న రైతుకు చివరికి చేతిలో చిల్లి గవ్వ కూడా మిగడలం లేదని, ఇప్పటికైనా కష్టించే రైతులను గుర్తించాలని అధికారులను కోరారు. రైతులకు బోనస్ ఇస్తామనే ఊక దంపుడు మాటలతోనే పొద్దు గడుస్తున్న ప్రభుత్వం రైతులను గుర్తించాలని, అప్పుడే అది రైతు ప్రభుత్వం అవుతుందన్నారు.

## మైక్రోసాఫ్ట్ లో కొత్త ఉద్యోగాలు...
## సత్య నాదెళ్ల కీలక ప్రకటన

గతేడాది వేలాది ఉద్యోగాల కోతలు చేపట్టిన టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ఇప్పుడు మళ్లీ నియామకాలకు సిద్ధమవుతోంది. అయితే ఈసారి నియామక ప్రక్రియలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నైపుణ్యాలు ఉన్నవారికే పెద్దపీట వేయనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఇన్వెస్టర్ బ్రాడ్ గెర్స్టనర్‌తో జరిగిన బీజీ2 పాడ్‌కాస్ట్‌లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఈ విషయాలను వెల్లడించారు. భవిష్యత్తులో తమ ఉద్యోగుల సంఖ్యను పెంచుతామని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ నియామకాలు 'స్మార్టర్, మోర్ లెవరేజ్డ్' పద్ధతిలో ఉంటాయని, ఏఐ సాంకేతికతే దీనికి చోదకశక్తిగా నిలుస్తుందని తెలిపారు. 2025 జూన్ చివరి నాటికి మైక్రోసాఫ్ట్‌లో సుమారు 2.28 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. గతంలో దాదాపు 15,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించినప్పటికీ, ఉద్యోగుల సంఖ్య దాదాపు స్థిరంగా ఉంది. దీనికి భిన్నంగా, ఏఐ బూమ్ రాకముందు 2022లో కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 22 శాతం పెంచుకుంది.


# ఆఊర్లో పాదరక్షలు నిషేధం?

## -నియమం ఉల్లంఘిస్తే చెల్లించాలి భారీ మూల్యం.

మంత్రాలయం నవంబరు 2 పల్లె వెలుగు (ప్రతినిధి) ప్రపంచంలోని ప్రతివ్యక్తి సాదారణంగా బయటికి వెళ్లాలంటే కచ్చితంగా చెప్పులో, బూట్లో ధరించిన తరువాతే బయటికి వెళతారు. ప్రపంచంలోని ప్రతి వ్యక్తి బయటికి వెళ్లాలంటే కచ్చితంగా చెప్పులో, బూట్లో ధరించిన తరువాతే బయటికి వెళతారు. కొంతమంది ఇంటి లోపల కూడా చెప్పులుధరించే నడుస్తారు. బయటికి వెళ్ళిన అప్పుడు కాలికి ఎలాంటి గాయం కాకుండా, ఏమీగుచ్చు కోకుండా ఉండేందుకు ఇలా చేస్తుంటారు. అందుకే చెప్పులను పాదరక్షలు అని కూడా అంటారు. కానీ దక్షిణ భారతదేశంలో ఉన్న ఒక గ్రామంలో ఓవింత ఆచారం అది నియమంగా మారింది. ఆచరించే నియమాన్ని ఉల్లంఘించారంటే భారీ మూల్యం చెల్లించక తప్పదంట. ఇంతకీ ఏంటి అంటారా అక్కడి ప్రజలు ఎప్పుడూ బూట్లు, చెప్పులు ధరించరట. ఇంటి నుంచి బయటికి వెళ్లినా, గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లినా వారు అస్సలు చెప్పులు ధరించరట. అక్కడ షూస్, స్లిప్పర్స్‌పై నిషేధం విధించినట్లు చెబుతారు అక్కడి ప్రజలు. దీని వెనుక చాలా ఆసక్తికరమైన కారణం ఉంది. మరి అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఈచిన్న గ్రామం పేరు అండమాన్. ఇది తమిళనాడు రాజధాని చెన్నైకి 450 కిలోమీటర్ల దూరంలో ఉంది. పూర్వం ఆగ్రామంలో దాదాపు 130 కుటుంబాలు ఉండేవి. చాలా మంది ప్రజలు పొలాల్లో పనిచేసుకునేరైతులు లేదా కూలీలే ఉంటారు. వీధుల్లో కూడా చెప్పులు ధరించరు.. ఈగ్రామంలో వేసవికాలంలో వృద్ధులు లేదా అనారోగ్యంతో ఉన్నవారు మధ్యాహ్న సమయంలో మాత్రమే చెప్పులు, బూట్లు ధరించే అవకాశం కల్పిస్తారట. పిల్లలు కూడా బూట్లు, చెప్పులు వేసుకోకుండానే బడికి వెళ్తుంటారు. నిజానికి ఈగ్రామాన్ని ముత్యాలమ్మ అనే దేవత కాపాడుతుందని అక్కడి ప్రజలు నమ్ముతారు. ప్రజలు ఆమె గౌరవార్థం బూట్లు, చెప్పులు ధరించరు. పాదరక్షలు, చెప్పులు వేసుకుని గుడిలోపలికి ఎలాగైతే వెళ్లరో ఈగ్రామాన్ని కూడా దేవాలయంలాభావించి, కాళ్లకు చెప్పులు వేసుకోకుండా ఇక్కడ నడుస్తారు. ఈఆచారం చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఎవరి బలవంతం గానో ఈ ఆచారాన్ని పాటించడం లేదట. కేవలం వారివిశ్వాసాల ప్రకారమే ఈఆచారాన్ని పాటిస్తారు. ఒకవేళ బయటి నుంచి అతిథి గ్రామానికి వస్తే వారికి ఈసంప్రదాయంగురించి చెబుతారు. ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉంటే గ్రామంలోకి అనుమతిస్తారట. అయితే ఏళ్ళనాటి నియమాన్ని పాటించకపోతే గ్రామంలో జ్వరంవ్యాపించి మరణానికి దారితీస్తుందని ప్రజలలో ఒక నమ్మకం ఉంది. మార్చి, ఏప్రిల్‌లో గ్రామస్తులు దేవతను పూజిస్తారు. అలాగే 3 రోజుల పాటు పండుగను ఘనంగా నిర్వహిస్తారు.

## పండగ సీజన్ లో
## రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాల జోరు

ప్రముఖ ద్విచక్రవాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ అక్టోబర్ నెలలో అమ్మకాల్లో సత్తా చాటింది. పండగ సీజన్ డిమాండ్, మార్కెట్‌లో సానుకూల సెంటిమెంట్ కారణంగా గతేడాది ఇదే నెలతో పోలిస్తే మొత్తం విక్రయాల్లో 13 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ ఏడాది అక్టోబర్‌లో 1,24,951 యూనిట్లను విక్రయించగా, గతేడాది ఇదే సమయంలో ఈ సంఖ్య 1,10,574 యూనిట్లుగా ఉంది. కంపెనీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, దేశీయ అమ్మకాలు 15 శాతం పెరిగి 1,01,886 యూనిట్ల నుంచి 1,16,844 యూనిట్లకు చేరాయి. అయితే, ఎగుమతులు మాత్రం నిరాశపరిచాయి. గతేడాది 8,688 యూనిట్లుగా ఉన్న ఎగుమతులు, ఈసారి 7 శాతం తగ్గి 8,107 యూనిట్లకు పరిమితమయ్యాయి. పండగ సీజన్ ఉత్సాహం దేశవ్యాప్తంగా అమ్మకాలకు ఊతమిచ్చిందని ఐషర్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ బి. గోవిందరాజన్ తెలిపారు. "సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 2.49 లక్షల మోటార్‌సైకిళ్లను విక్రయించి రికార్డు సృష్టించాం. మా కంపెనీ చరిత్రలో పండగ సీజన్‌లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన. మా బ్రాండ్‌పై రైడర్లకు ఉన్న అచంచలమైన అభిమానానికి ఇది నిదర్శనం" అని ఆయన వివరించారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాల వృద్ధి, దేశంలోని టూవీలర్ పరిశ్రమ మొత్తం పుంజుకుంటున్న తరుణంలో జరగడం గమనార్హం. జీఎస్టీ సంస్కరణలు, పండగ డిమాండ్‌తో టీవీఎస్ మోటార్, సుజుకి మోటార్‌సైకిల్ వంటి ఇతర ప్రముఖ కంపెనీలు కూడా అక్టోబర్‌లో 8 నుంచి 11 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సెంటిమెంట్, కొత్త మోడళ్ల విడుదల వంటి అంశాలు దీపావళికి ముందు టూవీలర్ అమ్మకాలకు మరింత ఊపునిచ్చాయని విశ్లేషకులు భావిస్తున్నారు. క్లాసిక్ 350, బుల్లెట్, హంటర్ 350, హిమాలయన్ వంటి మోడళ్లతో మిడ్-సైజ్ మోటార్‌సైకిల్ సెగ్మెంట్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది.



# చలో ఏటునాగారంకు తరలి వెళ్తున్న వేలాదిమంది ఆదివాసీలు.

## సోమవారం వ్యవసాయ పనులు బంద్.






ములుగు జిల్లా బ్యూరో, నవంబర్ 02 ( పల్లె వెలుగు లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, ఏటూరునాగారంలో సోమవారం (నేడు) నిర్వహించే మహా ధర్నాకు వెంకటాపురం, వాజేడు మండలాల నుండే గాక భద్రాచలం నియోజకవర్గం లోని మండలాల నుండి వేలాది మంది ఆదివాసీలు చలో ఎటూరు నాగారం మహా ధర్నా కార్యక్రమానికి గ్రామాలకు, గ్రామాలు తరలి వెళ్లే కథన రంగానికి దూసుకుపోతున్నారు. చలో ఎటూరు నాగారం కార్యక్రమం మహాధర్నా సందరరేగా వ్యవసాయ పనులు సోమవారం ఆటంకం ఏర్పడింది. తెలంగాణ ఆదివాసి ప్రజాసంఘాల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ పిలుపుమేరకు, ఆదివాసి సంఘాలు ఐక్యంగా జేఏసీగా ఏర్పడి, గత 20 రోజులుగా ఆదివాసి గ్రామాల్లో చలో ఎటూరునాగారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని,లంబాడాలు ఎస్టీ జాబితాలో ఉండటం వల్ల జరిగే నష్టాన్ని వివరిస్తూ, గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ, ఆదివాసీలను చైతన్యపరిచారు. విస్తృత విస్తృతప్రచారంతో,పాటు కరపత్రాలను, గోడపత్రికలను పంపిణీ చేశారు. వందలాది వాహనాలు, ద్విచక్ర వాహనాలతో తరలి వెళ్లేందుకు ఆదివాసీలు ఉరకలెత్తే ఉత్సాహంతో, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఉధృతంగా పోరాటాలు నిర్వహించి, హక్కులు సాధించుకుందామని ఆదివాసీలు ప్రతినబూనారు.

# గ్రామాలలో అల్లర్లుకు పాల్పడితే చర్యలు తప్పవు

## తాలూకా ఎస్పై రామాంజనేయులు



ఆదోని ప్రతినిధి, నవంబర్ 2, పల్లె వెలుగు : ఆదోని తాలూకా పరిధిలో ఉన్న గ్రామాలలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాలూకా ఎస్పై రామాంజనేయులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నెట్టికల్ గ్రామంలో ఎస్పై ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరు కూడా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాలలో పండగలు, దేవర్లు ప్రజలందరూ కూడా అన్నదమ్ముల మాదిరి కలిసిమెలిసి జరుపుకోవాలని ఆయన తెలిపారు. ప్రజలకు ఏమైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు రావాలని, భూ సమస్యలు ఏమైనా ఉంటే కూడా పరిష్కారం అయ్యే విధంగా ఉంటే గ్రామ పెద్దల సమక్షంలో జరుపుకోవాలని లేని యెడల న్యాయపరంగా ముందుకు పోవాలని సూచించారు.

## ఈసారి కూడా ఐపీఎల్ వేలం విదేశాల్లోనేనా...?




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌కు సంబంధించిన మినీ వేలంపై కీలక సమాచారం బయటకు వచ్చింది. ముందుగా ఈ వేలాన్ని భారత్‌లోనే నిర్వహిస్తారని వార్తలు వచ్చినా, తాజాగా ఈ ప్రణాళికలో మార్పు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈసారి కూడా వేలాన్ని విదేశాల్లో, ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో నిర్వహించేందుకు బీసీసీఐ మొగ్గు చూపుతోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, డిసెంబర్ 14న ఈ మినీ వేలం జరగనుంది. ఒకటి కంటే ఎక్కువ రోజులు అవసరమైతే డిసెంబర్ 13ని కూడా పరిశీలనలో ఉంచారు. వేదికగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లోని అబుదాబి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. దీంతో పాటు ఒమన్, ఖతార్ వంటి దేశాలను కూడా బీసీసీఐ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఫ్రాంచైజీలకు ఇంకా అధికారికంగా నగరం పేరు చెప్పనప్పటికీ, గల్ఫ్‌లో నిర్వహణపై సూచనలు అందినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈసారి వేలాన్ని స్వదేశంలోనే నిర్వహించాలని బీసీసీఐ బలంగా భావించింది. ముంబై, బెంగళూరు నగరాలను ప్రాథమికంగా ఎంచుకున్నప్పటికీ, అదే సమయంలో దేశవ్యాప్తంగా పండగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో అనువైన వేదికను ఖరారు చేయడం సవాలుగా మారింది. ఈ కారణంగానే వేలాన్ని విదేశాలకు తరలించాలని నిర?యించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వేలానికి సంబంధించి ఆటగాళ్ల రిటెన్షన్ (అట్టిపెట్టుకోవడం) కోసం ఫ్రాంచైజీలకు నవంబర్ 15ను చివరి తేదీగా నిర?యించారు. ఈ గడువులోగా ఫ్రాంచైజీలు తాము అట్టిపెట్టుకునే, విడుదల చేసే ఆటగాళ్ల జాబితాను సమర్పించాల్సి ఉంటుంది. నవంబర్ 15 లోపే వేలం తేదీ, వేదికపై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. తొలిసారిగా గత సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు ఐపీఎల్ టైటిల్ గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు ఆర్సీబీ తమ జట్టును ఎలా తీర్చిదిద్దుకుంటుంది, ఎవరెవరిని రిటైన్ చేసుకుంటుందనే దానిపై అభిమానుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.

## మహిళల వరల్డ్ కప్ ఫైనల్: నవీ ముంబైలో వర్షం... ఆలస్యంగా టాస్

భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరగాల్సిన మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరగాల్సిన ఈ మ్యాచ్ టాస్ వర్షం కారణంగా ఆలస్యమైంది. తాజా సమాచారం ప్రకారం, మధ్యాహ్నం 3 గంటలకు టాస్ వేయనుండగా, 3:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం సమయంలో చిరుజల్లులు ప్రారంభం కావడంతో మైదానం సిబ్బంది వెంటనే కవర్లు కప్పారు. దీంతో ఇరు జట్ల క్రీడాకారిణులు వార్మప్ చేయకుండా డగౌట్‌కే పరిమితమయ్యారు. అయితే, షెడ్యూల్ ప్రకారం టాస్‌కు అరగంట ముందు, అంటే 2 గంటల సమయంలో వర్షం ఆగిపోయి, కాసేపు ఎండ వచ్చింది. సిబ్బంది కవర్లు తొలగించడంతో అభిమానులు కేరింతలు కొట్టారు.